




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 293 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 11 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్..

# ఇది నా బాధ్యత



- కొత్త చెరువు జెడ్పీ హై స్కూల్ ఆధునిక దేవాలయం.. జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రం
- ఆడ బిడ్డల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చా..
- రిజర్వేషన్‌లలో మహిళకు పెద్ద పీట వేశా
- నారా లోకేష్ విద్యా శాఖను ఏరికోరి మనస్ఫూర్తిగా తీసుకున్నారు
- ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తనది
- ఎవరైనా గంజాయి సాగు చేసినా అమ్మినా అదే వారికి చివరి రోజు
- గంజాయికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్

**పుట్టపర్తి**

రెండోసారి ఘనంగా మెగా పీటీఎం కార్యక్రమం జరుపుకోవడం ఒక చరిత్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్తచెరువు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పీటీఎం సమావేశంలో సీఎం పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు పాఠం చెప్పారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కొత్త చెరువు జెడ్పీ హై స్కూల్ ఆధునిక దేవాలయమని.. జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రమని చెప్పుకొచ్చారు. ఇక్కడ చదుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతుగా పాఠశాలను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. 'నా టీచర్‌ను ఎప్పుడూ మరిచిపోలేదు. 1978లో నేను ఎమ్మెల్యే అయ్యాను. రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ఏనాడు పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేదు. నారా లోకేష్ చదువు బాధ్యతను నా సతీమణి తీసుకుంది' అని తెలిపారు. ఆడ బిడ్డల కోసం ఎన్నో - మిగతా3లో

## మోదీ అరుదైన ఘనత



- 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగం
- కాంగ్రెస్ ప్రధానులందరివి 17
- మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు
- విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్
- నమీబియా రాజధాని విండ్‌హోక్‌లో స్థానిక కళాకారుల ప్రదర్శన

3



నా కుమారులను రక్షించండి..

## మహిళ వినతి.. స్పందించిన పవన్

- ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి
- కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లిన పవన్
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలి



## గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!

- కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు.
- దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది
- హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు

# చంద్రబాబు.. ఇంక మీ డ్రామాలు ఆపండి

- మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా రాతలు రాయడానికి, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి?.
- చంద్రబాబు.. రైతులకు నిజంగా మీరు మేలు చేస్తే.. మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు?
- మీకు కొమ్ముకాస్తున్న ఎల్లోమీడియా మరింతగా దిగజారిపోయారు
- 2.2లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట, 76 వేల రైతు కుటుంబాలకు చెందిన సమస్య ఇది
- గత 2 నెలలుగా మామిడి తోటల్లోనూ, ర్యాంపులవద్దా, ఫ్యాక్టరీల ముందు, పండిన పంటను కొనేవాడులేక రైతులు పారబోస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**తాడేపల్లి**

రైతుల పక్షాన మేము నిలబడితే ఎల్లో మీడియా దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఏంటి? ఈ ఆంక్షలు ఎందుకు? అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా రాతలు రాయడానికి, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి?. చంద్రబాబు.. రైతులకు నిజంగా మీరు మేలు చేస్తే.. మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నిన్నటి బంగారుపాళ్యం పర్యటనపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా రైతుల విషయమై.. - మిగతా3లో



## ఆ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్

- మంత్రి నారాయణ
- ఐఐటీ, నీట్‌లో అతి కొద్దిమార్కుల తేడాతో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్
- ఈ ఏడాది 80 మంది విద్యార్థులకు కోచింగ్
- శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం




## శాస్త్ర సాంకేతికత మండళ్లకు నిధుల కొరత

- కేరళ, యూపీ, హరియాణా, గుజరాత్‌లు తప్ప ఏ రాష్ట్రంలోనూ రూ.100 కోట్లు దాటని బడ్జెట్
- 2023-24లో తెలంగాణ రూ.8.40 కోట్లే
- ఏపీలో అయితే 2024-25 కాలంలో జీరో బడ్జెట్
- నీతి ఆయోగ్ నివేదికలో వెల్లడి



## సహజ వనరుల లైఫ్‘లైన్’!

- ప్రపంచాన్ని చుడుతున్న చమురు, గ్యాస్ పైప్‌లైన్స్
- అత్యంత పొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ నిర్మిస్తున్న భారత్
- హార్ముజ్ మార్గం బందైనా భారత్‌కి ఇబ్బంది లేదు
- వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్



## బాబు అదిరిపోయే

# స్కెచ్

- మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు.
- చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు.
- జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు
- అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్
- అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది

**విజయవాడ**

ఏపీలో కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు. అందుకే చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. ఇప్పుడు తెలుగుదేశం విపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్చార్జిల నియామకం పై దృష్టి పెట్టింది. 11చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అక్కడ టిడిపి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని చూస్తోంది. ఇంకోవైపు జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. అయితే ఇక్కడ ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలపై దూకుడు ప్రదర్శించకుండా.. సమన్వయంతో వ్యవహరించే వారికి ఇన్చార్జులుగా నియమించాలని చూస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలు తీసుకుంటోంది.జనసేన తో పాటు బిజెపి గెలిచిన చోట్ల వైసిపి క్యాడర్ పెద్ద ఎత్తున చేరింది. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు తప్పవు. అందుకే క్షేత్రస్థాయిలో బలమున్న టిడిపి క్యాడర్ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు మంచి ఆలోచన చేశారు. అక్కడ జనసేన, బిజెపి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే వారికి ఇంచార్జ్ పదవులు కట్టబెట్టనున్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో వర్మ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే అదే నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పెద్ద ఎత్తున జనసేనలో చేరింది. వారు అప్పటి సీన్ క్రియేట్ చేసుకున్నారు. దానినే ప్రశ్నిస్తున్నారు వర్మ. అయితే అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్. అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకే ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే.. సమర్థవంతమైన నేతలకి అక్కడ బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు - మిగతా3లో

## 17కు పెరిగిన మృతుల సంఖ్య

- ఇంకా ఆచూకీలేకుండా పోయిన నలుగురి కోసం గజ ఈతగాళ్ల బృందాలు గాలింపు
- ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే 40 ఏళ్లనాటి ఏకైక గంభీర్ వంతెన కుప్పకూలడంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి

# చంద్రబాబు.. ఇంక మీ డ్రామాలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ప్రభుత్వానికి సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. ఇదే సమయంలో పిచ్చి రాతలు రాసిన పచ్చ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

1. చంద్రబాబు.. మీరు, మీ ఈనాడు, మీ ఆంధ్రజ్యోతి, మీ టీవీ-5లు సహా మీకు కొమ్ముకాస్తున్న ఎల్లోమీడియా మరింతగా దిగజారిపోయారు. నిన్న బంగారుపాళ్యంలో రైతులకు సంఘీభావంగా నా పర్యటనకు, మీరు ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందలమందిని నోటీసులతో నిర్బంధించినా, అణచివేతకు దిగినా, చివరకు లాఠీఛార్జి చేసినా, వెరవక వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా, తమగోడు చాటుతూ హాజరయ్యారు. ప్రభుత్వ తీరుపట్ల రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసింది. ఇదే సందర్భంలో కొంతమంది రైతులు, తమకు తీవ్ర నష్టం వచ్చినా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని, ఈ దేశం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో రోడ్లపై మామిడికాయలు వేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది నేరమన్నట్టుగా, రైతులను, వారి తరపున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని పట్టుకుని రౌడీషీటర్లుగానూ, అసాంఘిక శక్తులుగానూ, దొంగలుగానూ చిత్రీకరిస్తూ వ్యాఖ్యానాలు చేస్తూ, మరోవైపు వక్రీకరిస్తూ తప్పుడు రాతలు మీ ఈనాడులో, మీ ఎల్లోమీడియాలో రాయించడం మీకే చెల్లింది. తప్పుడు వక్రీకరణలతో ఇలా మాట్లాడ్డం వ్యవసాయం పట్ల, రైతు సమస్యల పట్ల మీకు, మీ ప్రభుత్వానికి, మిమ్మల్ని భుజానమోస్తున్న మీ ఎల్లోమీడియాకు ఉన్న తేలికతనానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏమైనా ఉంటుందా? చంద్రబాబుగారు మీరు పాలకుడని చెప్పుకోవడానికి మీకు సిగ్గు ఉండాలి? పత్రికలు, టీవీలు అని చెప్పుకోవడానికి మీ ఎల్లోమీడియాకు సిగ్గు ఉండాలి?

2. 2.2లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట, 76 వేల రైతు కుటుంబాలకు చెందిన సమస్య ఇది. గత 2 నెలలుగా మామిడి తోటల్లోనూ, ర్యాంపులవద్దా, ఫ్యాక్టరీల ముందు, పండిన పంటను కొనేవాడులేక రైతులు పారబోస్తున్నారు. ఇలాంటి ఘటనలకు మనమంతా సాక్షులమే. మరి వీళ్లంతా మీ కంటికి రౌడీలు, దొంగలు, అసాంఘిక శక్తులు మాదిరిగానే కనిపిస్తున్నారా? కష్టాల్లో ఉన్న రైతులకు చేదోడుగా మీరు ఉండకపోగా, ఒక బాధ్యత గల ప్రతిపక్షంగా మేం రైతుల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నంచేస్తే, ఆ కార్యక్రమంపై మీరు చేస్తున్న వెకిలి వ్యాఖ్యలు, రాస్తున్న వెకిలి రాతలు, వక్రీకరణలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

3. మీ సిద్ధాంతం ప్రకారం చూస్తే ఇకపై రాష్ట్రంలో తమకు అన్యాయం జరిగిందని రోడ్డెక్కే ప్రతి రైతూ, ప్రతి యువకుడూ, ప్రతి నిరుద్యోగి, ప్రతి మహిళా, ప్రతి ఉద్యోగీ, వారికి అండగా నిలబడేవాళ్లంతా మీదృష్టిలో రౌడీలు, అసాంఘిక శక్తులు, దొంగలు... అంతేకదా చంద్రబాబుగారూ..! అంతేకాదు, అసలు వీరికి ఏ ఒక్కసమస్యాలేదని, అన్ని



హామీలూ మీరు తీర్చేశారని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అందుకొని ఆనందంతో వీరంతా కేరింతలు కొడుతున్నారనే కదా మీ వక్రభాష్యం. తమకు ధరలేదని ఆందోళన చేసిన మిర్చి రైతులు, ధాన్యం రైతులు, కోకో రైతులు, పొగాకు రైతులు.. వీళ్లందరూ బాగున్నారని, మంచి రేట్లు వచ్చినా, వీళ్లందరూ అసాంఘిక శక్తులు కాబట్టి వీరు రోడ్లు ఎక్కారనేగా మీ ఉద్దేశం. ఇదేం పద్ధతి, ఇదేం విధానం చంద్రబాబుగారూ..?

4. మామిడి రైతులు కష్టాల్లో లేకపోతే, రైతులు పంటను తెగనమ్ముకోకపోతే, మీరు ఎంతమేర అమలు చేశారన్న విషయం పక్కనపెడితే, కిలోకు రూ.4లు ప్రభుత్వం నుంచి ఇస్తామన్న ప్రకటన ఎందుకు చేశారు? ఫ్యాక్టరీలు కిలో రూ.8ల చొప్పున కొనుగోలు చేయాలని దొంగ ఆదేశాలైనా ఎందుకు జారీచేశారు? కర్ణాటకలో కిలో రూ.16ల చొప్పున కనీస ధరకు కొనుగోలుచేస్తామని కేంద్ర ప్రభుత్వం, మీ ఎన్డీయేలోనే ఉన్న జేడీఎస్ పార్టీ నాయకుడు కుమారస్వామికి లేఖ ఎందుకు రాసింది? బంగారుపాళ్యంలో నా పర్యటన కార్యక్రమం ఖరారుకాగానే మీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు?. దాని అర్థం రైతులు నష్టపోతున్నట్టే కదా? మరి రైతులు నష్టపోయినట్టు ఓవైపు మీరు అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని రైతుల పక్షంగా మేం ఎత్తిచూపితే మళ్లీ ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఏంటి? ఈ ఆంక్షలు ఎందుకు?

**ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసింది: వైఎస్ జగన్**

5. వైయస్సార్‌సీపీ హయాంలో రైతులకు ఏరోజు ఇలాంటి కష్టం రాలేదు. గతేడాది కూడా కిలో మామిడికి రూ.25-29ల ధర వచ్చింది. మరి మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎందుకు ధరలు పడిపోయాయి? ప్రతి ఏటా మే 10-15తేదీల మధ్య తెరవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను, ఈ ఏడాది ఆ సమయానికి ఎందుకు తెరవలేదు? ఒక నెలరోజులు ఆలస్యంగా ఎందుకు తెరిచారు? అవికూడా కొన్ని మాత్రమే ఎందుకు తెరిచారు? సకాలానికి ఫ్యాక్టరీలు తెరవకపోయినా చంద్రబాబుగారూ మీరు ఎందుకు పట్టించుకోలేదు, ఒకేసారి సరుకు వచ్చేలా చేయడంద్వారా ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కలిగించినట్టు కాదా? మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు%ఔ% ఇలా మీవాళ్లకు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఇదంతా చేయడంలేదంటారా? మీరు ఇస్తానన్న రూ.4లు ఎంతమంది రైతులకు ఇచ్చారు? ఎంతమంది రైతులకు రూ.8ల చొప్పున ఫ్యాక్టరీలు చెల్లించాయి? ఇదికూడా నిరుడు సంవత్సరం వైయస్సార్‌సీపీ పాలనతో పోలిస్తే ఎక్కడ రూ.29ల రేటు, ఎక్కడ ఈరోజు అమ్ముకుంటున్న రూ.2.5/3లు కేజీకి. దీన్ని నిలదీసే కార్యక్రమాన్ని ప్రతిపక్షనేతగా, రైతుల పక్షాన నిన్న బంగారుపాళ్యంలో నేను చేస్తే, మీ దగ్గర సమాధానాలు లేక రైతులు మీద, మామీద తప్పుడు మాటలు మాట్లాడతారా? తప్పుడు వక్రీకరణ రాతలు రాస్తారా?

6. చంద్రబాబుగారూ.. మీరు వచ్చిన తర్వాత వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, ఉల్లి, చీనీ, కోకో, పొగాకు, చివరకు మామిడి%ఔ% ఇలా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదన్నది వాస్తవం కాదా? గట్టిగా ప్రశ్నిస్తే, డ్రామాలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మిర్చిరైతులకు ధరలు రావడంలేదని గగ్గోలు పెడితే, కేంద్రంచేత కొనిపిస్తానంటూ డ్రామా చేశారు. చివరకు ఒక్క కిలో అయినా కొన్నారా? ఒక్క రూపాయి అయినా ఖర్చుపెట్టారా? టొబాకో రైతులు ఆందోళన చేస్తే, ఇంకో డ్రామా చేస్తూ, ప్రకటనలు చేయిస్తున్నారు. చిత్తశుద్ధితో మీరు వ్యవహరించారా?

7. మా ప్రభుత్వం ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలు కాక ఇతర పంటల కొనుగోలు విషయంలో రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టి రూ.7,800 కోట్లు ఖర్చు చేశాం. రైతులు నష్టపోతున్నా మీరెందుకు ఆ పనిచేయడం లేదు? ఏ పంటకు ఏ ధర ఉందనే దానిపై ఆర్బీకేల్లో రియల్ టైం మానిటరింగ్ చేసే %జవీ-ఞ్రా% ఏమైంది?

8. గత ఏడాది మీరు ఇస్తానన్న రైతు భరోసా రూ.20వేలు ఇవ్వలేదు, జూన్ 21 ఇస్తానని చెప్పి, జులై రెండోవారం అవుతున్నా ఇప్పటికీ, ఈ ఏడాదికూడా దాని గురించి ప్రస్తావించడంలేదు. సీజన్ మొదలై వారాలు గడుస్తున్నా పరిస్థితి అగమ్యగోచరమే. మా హయాంలో మే నెల చివరికల్లా రైతులకు పెట్టుబడి సహాయం వారి చేతికి అందేది.

9. వరదలు వచ్చినా, కరువులు వచ్చినా సమయానికే సీజన్ ముగిసేలోగా ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చే మా విధానాన్ని గాలికి వదిలేశారు. ఉచిత పంటలబీమాను పూర్తిగా ఎత్తేశారు, ఆర్బీకేలను, ఇ-క్రాప్ విధానాన్ని, గ్రామంలోనే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు సప్లై చేసే వ్యవస్థను, విత్తనం నుంచి పంటల కొనుగోలు వరకూ రైతును చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. టెస్టింగ్ ల్యాబ్స్‌ను నాశనం చేస్తున్నారు. ఇలా ప్రతిదశలోనూ రైతుకు తోడుగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారు. వీటిని ప్రశ్నిస్తే, మీ వైఫల్యాలను ఎత్తిచూపితే మాపైన, ఆందోళన చేస్తున్న రైతులపైనా అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోండి చంద్రబాబుగారూ..! రైతులకు తోడుగా నిలబడే కార్యక్రమాలు చేయండి.

# వేమిరెడ్డికి కలిసి రాని రాజకీయాలు

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు.అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది.నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు. అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీ?కి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది.టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉంటుంది.

# జగన్ పర్యటనలు ఎలా మారుతున్నాయి

**తిరుపతి :** వైసీపీ అధినేత జగన్ పర్యటనలు అంటేనే టెన్షన్ మధ్య సాగుతున్నాయి. నిజానికి ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు స్థానిక పోలీసులకు కూడా తలనొప్పిగా తయారయింది. జగన్ జిల్లాలకు వస్తున్నారంటే పోలీసులతో పాటు సిబ్బంది కూడా భయపడిపోతున్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని హెచ్చరికలుచేసినా బేఖాతరు చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ వివిధ వర్గాల సమస్యలపై జిల్లాలను పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనలు వరసగా వివాదం అవుతుండటం, ఏదో ఒక అనుకోని ఘటనలు జరుగుతుండటంతో శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగాల్సిన నష్టం రిగిపోతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి సమస్యలను అడ్రస్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అధికారంలో ఉన్నప్పుడు కనపడని సమస్యలు అధికారం లేనప్పుడు కనిపిస్తాయి. అది చంద్రబాబుకు అయినా.. జగన్ కు అయినా అంతే. కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ప్రతిపక్ష నేతలు అక్కడకు వెళ్లి పరామర్శించి తాము ఉన్నామని ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తారు. నిజానికి ప్రతిపక్ష నేతలు ఎవరు ఎన్ని పర్యటనలు చేసినా ఆ సమస్యలు పరిష్కారం కావు. అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. అది గిట్టుబాటు ధరలైనా? మరొకటైనా పవర్ లో ఉన్న పార్టీ స్పందిస్తేనే అనుకూలమైన నిర్ణయం వస్తుంది అది తెలిసినా ప్రజలు మాత్రం ప్రతిపక్ష నేతలు తమ వద్దకు వస్తే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని నమ్ముతారు. ఉదాహరణకు మిర్చి రైతుల సమస్యలపై గిట్టుబాటు ధరలు రావడం లేదని జగన్ గుంటూరు పర్యటనలు చేశారు. తర్వాత కొంత అధికార పార్టీలో హడావిడి కనిపించింది. ఆ సమస్య మళ్లీ ఇక కనిపించలేదు. ఇక పొగాకు కు మద్దతు ధర కల్పించాలంటూ రైతులు ఇబ్బందులు పడుతుండటంతో జగన్ పొదిల పర్యటన చేపట్టారు. తర్వాత కేంద్ర మంత్రి వచ్చి పొగాకు బోర్డును సందర్శించి వెళ్లారు. తర్వాత ఆ సమస్య పరిష్కారం అయిందో లేదో తెలియదు. ఇప్పుడు జగన్ బంగారు పాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులు పరామర్శించారు. అయితే ఇది కూడా నాలుగు రోజుల తర్వాత అంతే. కానీ జగన్ పర్యటనల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్యకర్తలు భారీగా తరలి వస్తుండటంతో పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పొదిలి పర్యటనలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో ఒక వ్యక్తి మరణించడం కలకలం రేపింది. దీనిపై జగన్ తో పాటు పలువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈరోజు తాజాగా బంగారుపాళ్యం ఘటనలో కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడ్డారు. జగన్ పర్యటనలు కొన్ని రోజుల ముందు హైటెన్షన్ మధ్య కొనసాగుతుండటంతో పోలీసులకు తలనొప్పిగా తయారయ్యాయి. అలాగని పర్యటనలకు అడ్డు చెప్పలేరు. నిబంధనలు పెట్టినా అమలు కావు. మరి మరో నాలుగేళ్లు ఇలాగే కొనసాగాల్సిందేనా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

జగన్ ది విధ్వంస యాత్రే : అచ్చెన్నాయుడు

జగన్ పర్యటన సినిమాసెట్టింగ్ మాదిరిగాఉందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేని సమస్యను సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాల్లో 99 శాతం మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయన్న అచ్చెన్నాయుడు పరిష్కారం కోసం కాదు..ప్రచారం కోసమే వాళ్ల ఆరాటమని, జనసమీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టి మరీ జనాలను తీసుకొస్తున్నారని అన్నారు. ఆరు కిలోమీటర్ల దూరంలో హెలిప్యాడ్‌కు అనుమతి కావాలన్నారని, వంద మీటర్ల దూరంలో అనుమతి ఇస్తామంటే ఒప్పుకోరని తెలిపారు. హెలిప్యాడ్ దగ్గరకు వచ్చి విధ్వంసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. క్రిమినల్ ఆలోచనలు, సెట్టింగ్‌లతోనే ఇలాంటి కార్యక్రమాలు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతకు చెందిన పొలంలో పండిన మామిడి పండ్లను తెచ్చి రోడ్లపైకి పోసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నటించారని, జగన్ విపక్షంలో ఉండి కూడా విధ్వంసాన్ని సృష్టించేలా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్.. ఇది నా బాధ్యత: సీఎం చంద్రబాబు



-మొదటిపేజీ తరువాయి

పథకాలు తీసుకొచ్చానని.. రిజర్వేషన్‌లలో మహిళకు పెద్ద పీట వేశానని గుర్తుచేశారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం డబ్బులు ఇచ్చి చదువు చెప్పించే బాధ్యత తనది అని స్పష్టం చేశారు. నారా లోకేష్ విద్యా శాఖను ఏరికోరి మనస్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తనది అని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో నో వేకెన్సీ అని బోర్డులు పెట్టారని.. ఇది చూసి చాలా సంతోషంగా అనిపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే అన్ని పాఠశాలల్లో కనపడాలని సీఎం అన్నారు.

**లోకేష్‌కు అభినందనలు..**

లీప్ యాప్‌ను తల్లిదండ్రులు డౌన్ లోడ్ చేసుకోవాలని... ఎవరైనా పిల్లలు స్కూల్‌కు డుమ్మా కొడితే పదిన్నర గంటలకే పేరెంట్స్‌కు మెసేజ్ వెళ్తుందన్నారు. లీప్ యాప్‌ను రూపొందించిన మంత్రి లోకేష్‌ను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. పిల్లల స్కూల్ బ్యాగ్‌లపై గత ప్రభుత్వంలో బొమ్మలు వేసుకున్నారని.. బడుల్లో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం స్కూల్స్‌లో మధ్యాహ్న బోజనం రద్దు చేసిందన్నారు. విద్యార్థి దశలో అన్నం పొట్లం కట్టుకొని వాగులు వంకలు దాటుకొని నడుచుకుంటూ బడికి వెళ్లే వాడినని గుర్తుచేసుకున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని... సన్న బియ్యంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు ముఖ్యమంత్రి.

వాటికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్...

ఎవరైనా గంజాయి సాగు చేసినా అమ్మినా అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. గంజాయికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తల్లి పట్ల భక్తి భావం పెరగాలని తల్లికి వందనం పేరు పెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క టీచర్‌ను కూడా నియమించ లేదని విమర్శించారు. బాత్రూంలో ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసి వేధింపులకు గురి చేశారని... వాటిని రద్దు చేశామని చెప్పారు. ఆగస్టు లోపల డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి టీచర్స్ బడికి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. 1995 ఆగస్టు 15 తేదీన మిడ్ డే మీల్స్ కార్యక్రమం ప్రారంభించామని.. విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ ఇచ్చామన్నారు. పిల్లలకు ఎకరా రెండు ఎకరాలు ఆస్తి ఇవ్వడం కాదని.. బాగా చదివిస్తే కుటుంబం, సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను వారికి నచ్చిన కాలేజీలో చదువుకునేలా చూడాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## ఆ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్

**అమరావతి:** రాష్ట్రంలోని గిరిజన, ఎస్సీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేలా ఏపీ మంత్రి నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐఐటీ, నీట్‌లో అతి కొద్దిమార్కుల తేడాతో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విషయంపై సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామితో నారాయణ చర్చించారు. ఈ ఏడాది 80 మంది విద్యార్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు నారాయణ తెలిపారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. మెటీరియల్, బోధనా సిబ్బందిని నారాయణ విద్యాసంస్థలు ఉచితంగా అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే పేద విద్యార్థులకు సహకారం అందిస్తోన్న నారాయణకు డోలా బాల వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## నా కుమారులను రక్షించండి.. మహిళ వినతి.. స్పందించిన పవన్

**అమరావతి :** ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు వెంటనే స్పందిస్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు ఉపముఖ్యమంత్రి. ఇప్పుడు తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.


## బాబు అదిరిపోయే స్కెచ్

-మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది.ప్రధానంగా జనసేన ఉభయగోదావరి తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా విజయం సాధించింది. ఆయా చోట్ల తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దానిని కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి ఉత్తమం. జనసేన తో పాటు బిజెపికి సీట్లు కేటాయించే నియోజకవర్గాల్లో టిడిపి కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. అది పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి నాయకత్వానికి తెలుసు. అందుకే చంద్రబాబు ఆ రెండు పార్టీల నాయకత్వాలతో ఆలోచన చేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ ల నియామకంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల.. వారి సిఫారసు తోనే టిడిపి ఇన్చార్జిలను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మూడు పార్టీల మధ్య సమన్వయ లోపంతో రాజకీయంగా లబ్ధి పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి వ్యూహంతో ఉంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది నేతలు కూటమి పార్టీల వైపు వెళ్లారు. వారు వచ్చే ఎన్నికల నాటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ఒక అంచనాలు ఉన్నాయి. పేరుకే వారి కూటమి పార్టీలో చేరారు కానీ.. అక్కడ విభేదాలు సృష్టించేందుకు వెళ్లారని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి వారి విషయాన్ని ముందే గ్రహించారు సీఎం చంద్రబాబు. వారిని వలస పక్షులతో పోల్చారు. అందుకే ఇప్పుడు టిడిపి ఇన్చార్జిల నియామకంలో.. ఆ రెండు పార్టీల అభిప్రాయాలను తీసుకొనున్నారు. మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయ సాధనకు.. ఎటువంటి లోపాలు తలెత్తకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 11 జూలై 2025

www.viswamvoice.com




# శ్రీ భాస్కర స్కూల్ లో ఘనంగా ముగిసిన మెగా పేరెంట్స్ సంబరాలు

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్** చింతూరు లో గల ప్రముఖ శ్రీ భాస్కర విద్యానికేతన్ పాఠశాల యందు మెగా పేరెంట్స్ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల ఆటపాటలతో, విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటల పోటీలతో,పోటీలలో గెలుపొందిన విజేత తల్లిదండ్రులకు బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది మెగా పేరెంట్స్ ఈవెంట్ కోసం పాఠశాలను ఒక కనులు విందుగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులను విద్యార్థులను ఉద్దేశించి భాస్కర స్కూల్ కరస్పాండెంట్ వేణు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని, భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మత్తుపదార్థాలు జోలికి వెళ్లకుండా, మంచిగా చదివి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం భాస్కర విద్యానికేతన్ ప్రిన్సిపాల్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో





కూడా ఉత్సాహంగా పాల్గొనాలని క్రీడల ద్వారా శారీరక మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని తెలిపారు. ఉపాధ్యాయుల పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో తల్లికి వందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీఈ త్రివేణి, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**- తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం**
**- క్రమశిక్షణతో కూడిన విద్య అలవరచాలి**
**- ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ , టిపి.వీడు పంచాయతీ కార్యదర్శి గంగరాజుదొర**

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** పిల్లల భవిష్యత్తు బావుండాలంటే వారి చదువుల్లో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని , తద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అలవడుతోందని శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ త్రిపురపెంట వీడు పంచాయతీ కార్యదర్శి గంగరాజు అన్నారు. ఎటపాక మండలంలో ని అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సీతాపురం, నందిగామ, తోటపల్లి, గౌరిదేవిపేట, గొల్లగూడెం, పినపల్లి, చిన్న నల్లకుంట, కొత్తూరు నారాయణపురం జడ్పీ ఉన్నత, ప్రభుత్వ గిరిజన హైస్కూల్ లో, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తల్లిదండ్రుల సలహాలు సూచనలు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్ గంగరాజు మాట్లా





డారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరిగేలా అవగాహన కల్పించాలని పేరెంట్స్ కు సూచించారు. పిల్లలు కేవలం చదువు మాత్రమే కాకుండా ఇతర ఉపయోగకర యాక్టివిటీల్లో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రగతి ముఖ్యమే అన్నారు. తగిన చర్యలు తీసుకుంటే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కార్యదర్శి గంగరాజుని సన్మానించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఇంచార్జీలు నాగజ్యోతి, సత్యమల్లిక, ఖాసీం, నాగేశ్వరావు, నాగేంద్రమ్మ, వరలక్ష్మి, నమ్రత, దివ్య, కృపా శివాని, జయంతి, శివాదేవి వాసవి, ప్రసన్న, జ్యోత్స్న, శ్రీనివాస్ అప్పాజీ, వెంకటలక్ష్మి, హిమన్సి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ పేరుతో తనిఖీలు

**- ఎటపాక సీఐ కన్నపరాజు ఎస్సై అప్పలరాజు ఆధ్వర్యంలో**

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా ఎటపాక పోలీసులు గురువారం నెల్లిపాక , నల్లకుంట హై స్కూల్ , ప్రైమరీ స్కూల్ పరిసర ప్రాంతాల్లో 100 అడుగుల దూరంలో ఉన్న పాన్ షాపులలో కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు నేతృత్వంలో ఎస్సై జి.అప్పలరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు అమ్మేవారికి హెచ్చరికలు జారీ చేశారు. 18 సంవత్సరాలలోపు వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రగ్స్, గంజాయి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు సీఐ ఎం.కన్నపరాజు తెలిపారు. ప్రజలలో పోలీసులు ఉన్నారని ధైర్యం





పెంచడానికి , చట్టవ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారికి భయం పెంచే విధంగా పోలీసులు కార్యక్రమాలు ఉంటాయన్నారు. తనిఖీలను నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. చుట్టు పక్కల ప్రాంతాలలో ఎక్కడైన గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీట్ లో మత్సేటి శివ సత్యప్రసాద్

**- బొమ్మూరులో పలుచోట్ల మెగా పేరెంట్స్ డే**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పేరెంట్స్ మరియు ఉపాధ్యాయులు,ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ )డే సందర్భంగా గురువారం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం బొమ్మూరులో పలుచోట్ల నిర్వహించారు. రాజమహేంద్ర వరం రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు మత్సేటి శివ సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనిత కాన్వెంట్,బిఆర్ అంబేద్కర్ సాంగిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల, అక్షర శ్రీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, జిపిఆర్ హై స్కూల్, మహాత్మా జ్యోతి భా పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్,లలో నిర్వహించిన కార్యక్రమాల్లో శివ సత్య ప్రసాద్ పాల్గొని విద్యార్థులను బాగా చదివించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా సాయం అందిస్తోందని చెప్పారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్లో పాల్గొన్న పుక్కాల శ్రీనివాస్



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో మెగా పేరెంట్స్ మీటింగ్ కు మండల టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్ హాజరయ్యారు. విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని శ్రీనివాస్ తెలియజేశారు.

## ఆదమరిస్తే ఇక అంతే..! వాహనదారులు జరభద్రం

**- రోడ్డుపై ఏర్పడిన గుంతను వెంటనే పూడ్చాలి.**
**- అధికారులు స్పందించాలని కోరుతున్న వాహనదారులు**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే దారి మధ్యలో భద్రాచలం నుండి చర్ల వెళ్లే ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. దాంతో రోడ్డు మీదుగా ప్రయాణిస్తున్న వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం పొంచి ఉంది. నిత్యం తెలంగాణ ప్రాంతమైన చర్ల నుండి వస్తున్న ఇసుక లారీలతో రోడ్డు దెబ్బతింది. దాంతో కన్నాయిగూడెం నుండి ఎటపాక వరకు గల రహదారి గుంతల మయంగా మారి ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే భయం వాహనదారులలో వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు సకాలంలో స్పందించి ప్రమాదం జరగకుండా ఈ గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి.

**చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా పిలుపు నిచ్చారు. చింతూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఏఎస్పీని మేళతాళాలతో ఆహ్వానించి,పుష్ప గుచ్చాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ తెల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలు జోలికి వెళ్లకుండా, మంచిగా చదివి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్య క్రమంలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, సీఐ దుర్గాప్రసాద్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పెంటమ్మ భద్రయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగేంద్రప్రసాద్, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ కే.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యకోసం అనేక నూతన సంస్కరణలు చేపట్టిందని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు ఉచిత యూనిఫామ్ అందజేస్తుందని, విద్యార్థులు ప్రభుత్వ కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువు పైన ప్రత్యేక శ్రద్ధవహించి ఉన్నతమైన స్థానాలను అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు జోలికి వెళితే జీవితాలు దుర్భరం అవుతాయని, కావున అటువంటి చెడు వ్యసనాలకు బలి కావద్దని సూచించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి పోటీలలో విజేతలు అయిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గణేష్ కుమార్, అప్పలనాయుడు, దుర్గాప్రసాద్, రాము, శివ, భూలక్ష్మి, దాసరి శ్రీనివాసరావు, చంద్రిక, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యలో ఘనంగా మెగా పేరెంట్స్ ఈవెంట్



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**చింతూరు మండలం లక్కవరం లో ఉన్న ఈ యం ఆర్ ఎస్ లో గురువారం మెగా పేరెంట్స్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల మైదానంలో మొక్కల నాటారు. ఏజెన్సీ కి వన్నె తెచ్చేల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పాఠశాల లో తమ పిల్లలకు సిటు లభించటం తమ అదృష్టం అని పేరెంట్స్ తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ దళిప్ సింగ్,ఏ పి ఓ జనార్దన్ రావు,ఏ టీ. డబ్ల్యూ. ఓ. సుజాత,యం ఈ ఓ లక్ష్మినారాయణ, ఎస్ ఏం సి చైర్మన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం 11 జూలై 2025
www.viswamvoice.com
ఎడిటోరియల్
విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

# ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం కావాలి ఆర్డిఓకే మాధవి

**అల్లవరం మండలం విశ్వం వాయిస్ న్యూస్ జూలై 10:** గోదావరి వరదలు ప్రకృతి విపత్తులు తుఫాన్లు వంటి విపత్తులను సమర్థవం తంగా ఎదుర్కొ నేందుకు మండల స్థాయి యంత్రాంగం సమాయత్తం కావాలని ఆర్డీవో కే మాధవి ఆదేశిం చారు. గురువారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం లో మండల అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్డీవో మాట్లాడుతూ గోదావరి వరదలు తుఫాన్లు వంటి ఎదుర్కొనేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళి కల తో ఒకటే, రెండు, మూడు ప్రమాద హెచ్చరికలకు అను గుణంగా ముంపు బారిన పడే గ్రామాలలో సహాయక చర్యలకు సర్వ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ సిపిడబ్ల్యు స్కీములు వద్ద త్రాగునీటి సరఫరాకై విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నా యంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలని, కమ్యూనికేషన్ వ్యవస్థ ఉండే విధంగా మెలకువలు పాటించాలని పునరావాస కేంద్రాలలో వసతులను కల్పించాలని, సహాయక చర్యలకు పడవలు గజ ఈతగాళ్లు లైఫ్ జాకెట్లతో సహా





సిద్దపరుచుకోవాలని నిత్య వసరాలు మూడు నెలల పాటు నిల్వ చేసు కోవాలని సూచిం చారు ప్రాణ ఆస్తి నష్టాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలతో రాష్ట్ర విపత్తుల స్పందన దళం సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లను గావిం చాలన్నారు. ఇప్పటికే గోదావరికి వరదలు వస్తున్న నేపథ్యంలో మరింత అప్ర మత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం మార్గదర్శ కాలకు,సూచనలు మ్యాపులు హెచ్చరికలకు అనుగుణంగా విపత్తు నివారణ చర్యలను సమగ్రంగా చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు తాసిల్దారు నరసింహారావు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# యవ్వన దశలో వేసే అడుగులే జీవితాన్ని నిర్ణయిస్తాయి

### రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ 2.0

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ జి.యస్.ఎన్ రెడ్డి, ఉండవల్లి రాంబాబు..

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలనందు మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ ను స్పెషల్ ఆఫీసర్ బి.ఈశ్వరి ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ ఎం రామారావు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్,ఉండవల్లి రాంబాబు చాణిక్య హాస్పిటల్ అధినేత డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యవ్వన ప్రాయంలో,ప్రప్రదమైన దశకు విద్యార్థులుగా చేరుకున్నారని, జీవితం పూలబాటగా సాగాలన్నా, ముల్లబాటగా మారాలన్నా,ఈ దశలో వేసే అడుగులు,తీసుకునే నిర్ణయాలు చాలా ముఖ్యమని సూచించారు, మందు, మత్తు పదార్థాలలో సంతోషం ఉందని యువత భ్రమ పడుతూ, దురలవాట్ల వైపు, మొగ్గు చూపుతున్నారని, దానివలన జీవితాలు పాడైపోతాయని వివరించారు, మంచి మార్గం లో ఉన్నత దశకు చేరేలా ప్రయత్నించాలన్నారు, విద్యార్థులు నడుస్తున్న తీరును గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు, అనంతరం గత ఇంటర్మీడియట్ పరిక్షా



ఫలితాలలో మండలంలోనే ఉత్తమ ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను,వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు,సంగీతంతో సహపంక్తి భోజనాలను చేసారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఐపీ శెట్టి, తెదేపా గ్రామ శాఖ అధ్యక్షులు కోట వెంకటరమణ, తెదేపా సీనియర్ నాయకులు వల్లూరి శ్రీనివాసరావు



చౌదరి, జనసేన నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దొంతంశెట్టి బాల కేదారీశ్వరుడు, కె వెంకట సురేష్, ఎంపీటీసీ గంటి రోజా, రాయవరం మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ,కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్







**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం చింతూరు కస్తూరిబా బాలికల పాఠశాల లో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ఎంతోఘనంగా జరిగింది. స్పెషల్ అధికారిని రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతంగా జరిపించామని, ఈ మీటింగ్ లో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని, మొదట గా తల్లికి వందనం కార్యక్రమం పూర్తి చేసి, తదుపరి తల్లులకు కుర్చీ ఆట నిర్వహించడం జరిగింది అని తదుపరి తండ్రులకు టగ్ ఆఫ్ వార్ ఆట ని నిర్వహించడం జరిగింది అని తెలిపారు.క్రీడా కార్యక్రమం ముగిసిన తరువాత గెలుపొందిన తల్లి దండ్రులు కు బహుమతి ప్రదానం కార్యక్రమం జరిగిందని తెలిపారు.గ్రీన్ ప్లాంట్ కార్యక్రమం లో తల్లులు, విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.ఈ మెగా పేరెంట్స్ కార్యక్రమం లో స్థానిక ఏం డి ఓ సుందం శ్రీనివాస్ దొర,ఎంఇఓ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. కార్యక్రమం కి వచ్చిన వారికీ అవసరం అయినా మందులు మెడికల్ శాఖ వారు అందుబాటులో ఉంచారు అదే విధంగా సచివాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.మధ్యాహ్నం తల్లి తండ్రులు కు, విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశామని ప్రత్యేక అధికారిని రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాల లో ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరు నందు మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు విద్యార్థులు బ్యాండు మేళాలతో, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఆహ్వానం పలికి వారికి క్రీడా పోటీలు తల్లులకు రంగోలి, తండ్రులకు తగ్ ఆఫ్ వార్ నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ ఎఎస్పీ శ్రీ పంకజ్ కుమార్ ఐ పి యస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించడం జరి గింది. అదే విధంగా విద్యార్థులు అడిగిన సందే హాలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి



పెంటమ్మ గారు మండల విద్యాశాఖ అధికా రులు శ్రీ లక్ష్మీనారాయణ గారు, వెంకటేశ్వర్లు గారు సీఐ శ్రీ దుర్గాప్రసాద్ గారు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ శ్రీ ఆకుల వర నాగేంద్ర ప్రసాద్ గారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల విద్యార్థులు పూర్వ విద్యార్థులు దాతలు పాల్గొనడం జరిగింది.

## రాజోలు తహసిల్దార్ కార్యాలయంలో ఎసిబి దాడులు



**రాజోలు మండలం విశ్వం వాయిస్ న్యూస్** తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) కె. రాంబాబును రూ.20,000 లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ విషయంపై ఎసిబి డీఎస్పీ కిషోర్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన మేరకు ఫైర్ ఆఫీసర్‌గా పని చేసిన బైరిశెట్టి బాలకృష్ణ మరణానంతరం, ఆయన భార్య గుబ్బల కృష్ణ తులసి నుంచి ఎఫ్ఎంసి సర్టిఫికెట్ కోసం గతంలో రూ.15,000 లంచం తీసుకున్నారని చెప్పారు. తాజాగా, "నో ప్రాపర్టీస్, నో ఎర్నింగ్స్" సర్టిఫికెట్ ఇవ్వడానికి మరో రూ.20,000 డిమాండ్ చేశారని తెలిపారు.ఆమె నుంచి లంచం తీసుకుంటుండగా ఆర్ ఐ రాంబాబును పట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎసిబి సీఐలు ఎన్.వి. భాస్కరరావు, వై. సతీష్ కుమార్, డి. వాసుకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు



**విశ్వం వాయిస్ కాజులూరు 10** కాజులూరు మండల గ్రామాల్లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ మేరకు మండలానికి చెందిన 26 గ్రామాల్లోని ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఈ సమావేశాల్లో పాల్గొని పాఠశాల సమస్యలు, ప్రస్తుత విద్యా విధానంపై చర్చించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా విధానంపై అవగాహన కల్పించారు. పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులు తల్లిదండ్రులను ఆహ్వానించడంతో పాటు వారిని సత్కరించి విద్యార్థులకు ప్రతిభా, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక నాయకులు ప్రజా ప్రజాప్రతినిధులతో ఆటలు పోటీ నిర్వహించారు. కాగా పలుచోట్ల నాయకులు వచ్చేంతవరకు కార్యక్రమం నిర్వహించకుండా ఆపడంతో విద్యార్థుల తల్లితండ్రులు నిరీక్షించాల్సి నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో విద్యార్థుల తల్లితండ్రులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ రాంబాబు, ఎంఈఓలు జాన్, డేవిడ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు విద

## భక్తి శ్రద్దలతో గురుపౌర్ణిమ వేడుకలు



**విశ్వం వాయిస్ కాజులూరు 10** కాజులూరు మండల గ్రామాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ మేరకు షిర్డీసాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయాలకు విద్యుత్ దీపాలంకరణ చేసి భజన కార్యక్రమాలు చేపట్టారు.ఈ మేరకు ఆర్యవటం గొల్లపాలెం పెనుమల్ల కాజులూరు తదితరు గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలను అట్టహాసంగా జరిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## గురుపూజోత్సవం సందర్భంగా వెదురుపాక "గాడ్" ను దర్శించుకున్న ఎంపీ పురందేశ్వరి



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో ప్రసిద్ధి చెందిన విజయదుర్గ పీఠాధిపతి గాడ్ ను,గురుపూజోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు, మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురందరేశ్వరి గురువారం దర్శించుకుని, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆయనతో చర్చించా రు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారా యణ, మండపేట నియోజవర్గ కన్వీనర్ కెవివి సాయిరాం,అనకాపల్లి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, రాయవరం మండల బిజెపి అధ్యక్షులు శాకా దుర్గా శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లొల్ల గ్రామ సర్పంచ్ చాత్రాతి జానకి రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరాల రాంబాబు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ చీరట్ల సుబ్బారావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని రవీంద్రబాబు, కొత్తపల్లి శ్రీదేవి, కరుటూరి శ్రీనివాస్, కోన సత్యనారాయణ, గొడవర్తి రామచంద్ర రావు, మండపేట పట్టణ అధ్యక్షుడు నాళం ఫణి ప్రకాష్, మండపేట రూరల్ అధ్యక్షుడు పాలిక రమణ, బండారు సూరిబాబు, సూరంపూడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ఉత్తమ ఆక్వా రైతుగా యాళ్ల రవి



**విశ్వం వాయిస్ కాజులూరు 10** కాకినాడ జిల్లా కాజులూరు గ్రామానికి చెందిన యాళ్ల రవి ఆక్వా రంగానికి సంబంధించి కాకినాడ జిల్లా ఉత్తమ ఆక్వారైతుగా అవార్డు నందుకున్నారు. ఈ మేరకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మత్స్యశాఖ అధికారులు చేతుల మీదుగా గురువారం ఈ అవార్డును స్వీకరించారు. జిల్లా స్థాయి అవార్డును అందుకున్న యాళ్ల రవిని జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి (రాము), మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణ రావు తదితరులు అభినందించారు.

# సాంఘిక సంక్షేమ శాఖ బాలికల నూతన వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ






**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక సచివాలయం 2 వద్ద సాంఘిక సంక్షేమ శాఖ బాలికల నూతన వసతి గృహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. తరగతి గదులను ఎస్వీఎస్ అప్పలరాజు, విశ్రాంతి గదులను జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, వంటశాలను మారిశెట్టి భద్రం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థిని లను పేరుపేరునా పలకరించి చక్కగా చదువుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ రోజా ఎమ్మెల్యే నెహ్రూ కు ఇంతటి చక్కటి వసతి సముదాయాన్ని బాలికలకు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రామవరం ఇందిరా యానాదుల కాలనీలో సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో వారికి ఇక్కడ నూతన వసతి గృహం ఏర్పాటు చేశామని వారికి అన్ని రకాల సౌకర్యాలు ఇక్కడ కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ సత్యనారాయణ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వై వాణి, ఎండిఓ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బో దిరెడ్డి శ్రీనివాస్ వేములకొండ జోగారావు, ఈవోపీఆర్డి భాస్కరరావు, హాస్టల్ వార్డెన్స్ రోజా, ప్రభాకర్, నండ్ల చిరంజీవి, రాయి సాయి, పంచాయతీ సెక్రెటరీ శివ అధిక సంఖ్యలో విద్యార్థిని ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో శ్రీ ప్రజ్ఞ స్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహణ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జగ్గంపేట నందు ఇటీవల నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ఎంతో ఘనంగా సాగింది. ఈ సమావేశానికి స్కూల్ ఛైర్మన్ శ్రీ బండారు నాగబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభం ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల పరస్పర పరిచయంతో జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రత్యేకతలు, విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయుక్తమైన విద్యా విధానాలపై చర్చించబడింది. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, పిల్లలలో క్రమశిక్షణ, ఆచరణాత్మక విజ్ఞానం పెంపొందించేందుకు స్కూల్ తీసుకుంటున్న చర్యలపై వివరంగా వివరణ ఇవ్వబడింది. కార్యక్రమంలో పేరెంట్స్ కోసం మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ తదితర వినోదాత్మక ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు స్కూల్ డైరెక్టర్ శ్రీమతి బండారు శ్వేత మొక్కలు బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సాయి దీప్తి మాట్లాడుతూ పిల్లలకు పాఠశాల విద్యతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు కూడా ఎంతో ముఖ్యమైనవి. తల్లిదండ్రులు సెల్ ఫోన్ల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలలో ఫోన్‌కు వ్యసనం పెరగకుండా ఉండేలా తగిన శ్రద్ధ వహించాలి. అలాగే హోం వర్క్, చదువుల పట్ల ఆసక్తి కలిగించే




బాధ్యత తల్లిదండ్రులదీ కూడా." అని తెలిపారు. అంతేగాక, విద్యార్థుల విద్య సంబంధిత ఏవైనా సందేహాలుంటే తల్లిదండ్రులు తమ తమ క్లాస్ టీచర్లను ఒక ఫోన్ కాల్ ద్వారానే సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, చైర్మన్ బండారు నాగబాబు, డైరెక్టర్ బండారు శ్వేత, కాలేజీ ప్రిన్సిపాల్ అభి, స్కూల్ ప్రిన్సిపాల్ సాయి దీప్తి మరియు స్కూల్ స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రుల నుంచి విశేష స్పందనను పొందింది.

## వేళంగిలో ఘనంగా బడి పండుగ




**కాకినాడ రూరల్(కరప): విశ్వం వాయిస్ న్యూస్.** కరప మండలం వేళంగి గ్రామంలో పెద్ద హరిజన పేట లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మెగా తల్లిదండ్రుల -విద్యార్థుల ఉపాధ్యాయురాలు సంయుక్త సమావేశం గురువారం ఒక పండుగ వాతావరణం లో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.గంగా భవాని మాట్లాడుతూ విద్యారంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పేందుకు గాను తల్లిదండ్రులు, విద్యార్థులతో ఉపాధ్యాయుల సమావేశం జరుగుతుందన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు దిశగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థుల- తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. బాల్య దశలోనే పిల్లలకు కష్టం, శ్రమ, నిజాయితీ వంటి నైతిక విలువలు నేర్పాలని బడి నుంచి బయటికి వెళ్లిన విద్యార్థి సమాజంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా బతకగలిగే సామర్థ్యాన్ని ఇటు ఉపాధ్యాయులు అటు తల్లిదండ్రులు అందివ్వాలి అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చదువుకున్న పిల్లల విషయంలో తీసుకున్న పథకాలు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది అందరూ కలిసి ప్రధానోపాధ్యాయులు గంగాభవానిని అభినందించారు. అనంతరం సహపంక్తి భోజనం జరిగింది.

## గండేపల్లి మండలంలో విద్యార్థులకు శక్తి యాప్ అవగాహన 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గండేపల్లి మండలంలో ని నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర హైస్కూల్లో బుధవారం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ అధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భద్రత, శ్రేయస్సు దృష్ట్యా వివిధ అంశాలపై చర్చించబడింది. ఈ కార్యక్రమంలో 'శక్తి యాప్' ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా బాలికలు, మహిళలు తక్షణ సాయం పొందగలిగే విధానాలను తెలియజేశారు. మహిళా భద్రతను పెంపొందించేందుకు ప్రభుత్వమే అందించిన ఈ యాప్ ఎలా ఉపయోగపడుతుందో జీవన ఉదాహరణలతో వివరించారు. అదే విధంగా, ప్రస్తుత సమాజంలో యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడే ఉద్దేశ్యంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వల్ల కలిగే దుష్పరిణామాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఇంకా, బాలికల రక్షణ, వారి భద్రతకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బాల్యవివాహాలు, వేధింపులు వంటి సమస్యలపై నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు. తల్లిదం డ్రులు తమ పిల్లల క్రమశిక్షణ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని, వారి నడవడికలు, స్నేహితులు, ఆన్‌లైన్‌లో వారు గడిపే సమయం వంటి వాటిపై పర్యవేక్షణ అవసరమని తెలియజేశారు. పిల్లల భవిష్యత్ ను మెరుగుపరిచే దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చా రు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో భద్రత, నైతిక విలువలపై స్పష్టతను కలిగిస్తూ, సమాజంలో సానుకూల మార్పులకు దారి చూపుతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.

## జగ్గంపేటలో రఫ్రాఫ్ గా తిరుగుతున్న ఇద్దరికి కౌన్సిలింగ్, బౌండ్ ఓవర్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట పట్టణంలో రఫ్రాఫ్‌గా తిరుగుతూ పబ్లిక్‌కు న్యూసెన్స్ కలిగిస్తున్న నెహ్రూ కాలనీకి చెందిన జి. వంశి (వయసు 25) మరియు గుర్రం పాలెం గ్రామానికి చెందిన ఎం. గురు దేవ్ (వయసు 32) అనే ఇద్దరిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం మేరకు, వీరు గురువారం పట్టణ పరిధిలో అనుచితంగా ప్రవర్తిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించారు. ఈ నేపథ్యంలో జగ్గంపేట సర్కిల్ ఆఫీస్ వద్ద సి ఐ వై ఆర్ కె వీరికి కౌన్సిలింగ్ ఇవ్వగా, తదుపరి జగ్గంపేట మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ముందు హాజరుపరచి, సత్ప్రవర్తన కొరకు బౌండ్ ఓవర్ చేయబడినట్టు సమాచారం. ఎవరైనా రోడ్లపై అల్లరి చేసి, రఫ్రాఫ్‌లా తిరుగుతూ ప్రజలకు న్యూసెన్స్ కలిగిస్తే, వారి పట్ల కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ హెచ్చరించారు

## ప్రయోజనాత్మకం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాలలు, మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలు, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలు, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయ, ఎయిడెడ్ పాఠశాల, జూనియర్ కళాశాలలు... ఇలా మొత్తం 50 విద్యా సంస్థల్లో విద్యార్థుల తో వారి తల్లి, దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ (మెగా పేరెంట్స్ టీచర్స్) సమావేశాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాలు ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగాయి. శంఖవరం కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయ ఆత్మీయ సమావేశానికి 243 మంది తల్లిదండ్రులు, శంఖవరం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ ఆత్మీయ సమావేశానికి 315 మంది తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యార్థులు తమ తమ హోలిస్టిక్ కార్డులను వారి తల్లి తండ్రులకు అందజేశారు. విద్యార్థుల ప్రదర్శించిన కోలాటం, ఫొటో బూత్, అచీవ్ మెంట్ వాల్, తల్లికి వందనం నమూనా, తల్లిదండ్రులు పొడవు, బరువు, వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులైన తల్లిదండ్రులు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ ప్రదర్శనల్లో విద్యార్థుల తో పాటుగా తల్లిదండ్రులు కూడా భాగస్వామ్యమై ఉత్సాహంగా గడిపారు. అంతేకాకుండా ఒకేషనల్ బ్యూటీ కోర్సు నేర్చుకుంటున్న విద్యార్థులు వారి తల్లులకు గోరింటాకుతో వివిధ ఆకృతులను ముద్రించి మెప్పించారు. రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో విద్యార్థుల తల్లి దండ్రులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులను గెలుచు కున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు నిర్వహించిన ఎలక్యూష్, చిత్రకళా రచన పోటీల్లో విజేత విద్యార్థులకు బహుమతులను, విద్య అభ్యాసంలో ఘనమైన ప్రతిభకనపరచిన విద్యార్థులకు జ్ఞాపికలను బహూకరించారు. విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులు కూడా మధ్యాహ్నం సహపంక్తి భోజనాన్ని స్వీకరించారు. ఈ ఆత్మీయ సమావేశాలకు ముఖ్య అతిథులుగా ఏపీ.మోడల్ స్కూల్స్ అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ కే.కృష్ణవేణి, శంఖవరం మండల ఎంపీడిఓ ఏ.లక్ష్మీరెడ్డి, ఎంపీడీవో వై.నాగలక్ష్మి, ఎంఈఓ1. ఎస్.వి.రమణ, ఎంఈ ఓ 2. టి. గోవింద్, ఎస్ఎంసి. చైర్మన్ ఏ.అనూష, ఎస్ఎంసి చైర్మన్ జి.లక్ష్మీజ్యోతి, శంఖవరం ఐసిడిస్. సీడీపీవో. పి.వెంకటలక్ష్మి హాజరు అయ్యారు. ప్రతీ పాఠశాలలోనూ మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమా ల్లో జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యుడు మేకల కృష్ణ, శంఖవరం ఉపసర్పంచ్ చింతంనీడి కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి.వెంకట రజని, కె.జి.బి.వి. ప్రిన్సిపాల్ బి.బాలామణి కుమారి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎ.వీర్రాజు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఏఎన్ంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## బెన్నబాబుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని న్యూఢిల్లీలోని సాహిత్య సేవా అవార్డు కౌన్సిల్ ప్రదానం చేసింది. గత కొన్ని దశాబ్దాలుగా బెన్నబాబు వైద్య రంగంలో అనేక సేవలు అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య రాష్ట్ర పోలిట్ బ్యూరో రాష్ట్ర సమాచార, ప్రచార శాఖ కార్యదర్శిగా, రెడ్ క్రాస్ జీవిత కాలపు సభ్యుడుగా, సెయింట్ జాన్ అంబులెన్స్ లైఫ్ మెంబర్‌గా ఇంటర్నేషనల్ హూమన్ రైట్ అండ్ క్రైమ్ కంట్రోలు లైఫ్ మెంబర్ గా నేషనల్ యాంటీ కరప్షన్ కమీషన్ లైఫ్ మెంబరుగా ఉంటూ అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటుగా వివిధ సేవా కార్యక్రమాలను అందిస్తున్నందుకు గాను జూలై 1వ తేదీ డాక్టర్స్ డే సందర్భంగా న్యూఢిల్లీ సాహిత్య సేవా అవార్డు కౌన్సిల్ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా "గౌరవ డాక్టరేట్" అవార్డు గ్రహీత పదిలం బెన్నబాబు మీడియాతో మాట్లాడుతూ... తనకు వచ్చిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సాహిత్య సేవా అవార్డు కౌన్సిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు సమిష్టి సహకారమే ఊపిరి

## రెఫరల్ చైర్మన్ నికోడమస్ స్లెస్సర్ బాబు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** ఇంటిలో తల్లిదండ్రులు, బడిలో ఉపాధ్యాయుల సమిష్టి సమన్వయ సహకారాలతోనే విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు రూపుదిద్దు కుంటుందని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేట రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఛైర్మన్, రెఫరల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ నికోడమస్ స్లెస్సర్ బాబు పేర్కొన్నారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు అనేక ఒత్తిడులను ఎదుర్కొంటున్నారని, వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి మంచి మార్గనిర్దేశం, సమిష్టి సహకారమే వారిని విజయపథంలో నడిపించగలదని ఆయన పేర్కొన్నారు. సీతయ్యమ్మపేట రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెఫరల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 2.0" – ఆత్మీయ సమావేశాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మధ్యాహ్నం 2 గంటలకు ముగిసిన ఈసమావేశంలో తల్లి, దండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతిని ఉపాధ్యాయులతో తులనాత్మకంగా సమీక్షించారు. విద్యార్థుల ఫలితాలు, గ్రేడ్‌లు, అభ్యాసన శైలి, బలాలు, బలహీనతలు మెరుగు పరచాల్సిన అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరంగా వివరించారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లపై





మార్గదర్శకాలను అందించారు. విద్యార్థులు బడి నుండి ఇంటికి చేరాక గడపవలసిన సమయాన్ని సద్వినియోగం చేసేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించేందుకు తల్లిదండ్రులకు మార్గదర్శకాలను సూచించారు. సాంఘిక మాధ్యమాల ప్రభావం, పాఠశాల శ్రద్ధ, స్నేహితుల మధ్య అనుబంధం, అనుసంధానం, నైతిక విలువలు, ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలపై చర్చలు జరిపారు. పిల్లల్లో నైతిక బోధ, సున్నితమైన భావోద్వేగాలు, చదువుపై శ్రద్ధ, భవిష్యత్ లక్ష్యాలు తదితర విషయాల్లో తల్లిదండ్రులు చూపవలసిన సహకారంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆహూతులైన తల్లిదండ్రులను ఉద్దేశించి ముఖ్య అతిథి చైర్మన్, కరస్పాండెంట్ నికోడమస్ స్లెస్సర్ బాబు మాట్లాడారు. కార్పొరేట్ స్థాయి సదుపాయాలతో తమ రిఫరల్ స్కూల్‌ను తీర్చిదిద్దామని, తమ పాఠశాలలపై తల్లిదండ్రులు తమ నమ్మకాన్ని ఇకపై కూడా కొనసాగించాలని కోరారు. రిఫరల్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాన బాధ్యత కలిగివుంటారని అన్నారు. ఈ సమావేశాల ద్వారా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య అనుబంధం పెరిగి, విద్యార్థుల అభ్యాసంలో మెరుగుదల సుసాధ్యం అవుతుంది అన్నారు. వెనుకబడిన విద్యార్థుల గ్రేడ్స్ మెరుగు పరచడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు, వారపు ప్రోగ్రెస్ రిపోర్ట్‌లు, తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ... మనమందరం కలిసి పనిచేస్తే, మన పిల్లల భవిష్యత్తును బంగారు బాటలో నడిపించవచ్చు అన్నారు. తల్లి దండ్రుల సహకారంతో స్కూల్ ఇంకా మంచి విజయాలు సాధించ గలదని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా తల్లి దండ్రులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

# తామరాడ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కిర్లంపూడి మండలానికి చెందిన తామరాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హెడ్‌మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మండల ప్రెసిడెంట్ అనుకుల శ్రీకాంత్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, మండల జనసేన నాయకుడు ఉలిసి ఐ రాజ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రతి విద్యాసంవత్సరానా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం ద్వారా విద్యా వ్యవస్థలో సానుకూల మార్పులకు దారి తీస్తున్నాం," అని పేర్కొన్నారు.అనుకుల శ్రీకాంత్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు అభివృద్ధి చెందాలంటే, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఒకదారిలో నడవాలి. పిల్లల ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన మార్గదర్శనం అవసరం" అన్నారు.అలాగే ఉలిసి ఐ రాజ్ మాట్లాడుతూ,





"ఇలాంటి కార్యక్రమాలు తల్లిదండ్రులకు పాఠశాల పరిస్థితులపై స్పష్టతనిచ్చి, వారి పాత్రను మరింత శక్తివంతంగా మార్చుతాయన్నారు. జనసేన తరపున విద్యా రంగంలో సహకారం అందించేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధం" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు తోట అయ్యన్న, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎలుగు బంటి శ్రీను, ప్రముఖ నాయకులు కంచుమర్తి రాఘవ పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులతో సమీక్ష జరిపిన అనంతరం, విద్యార్థుల ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల ఆటల పోటీలు నిర్వహించారు. చివరగా విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ భోజన విందు ఏర్పాటు చేయడం జరిగింది.

# మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

## సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గోకవరం మండలం కామరాజు పేట గ్రామంలో గ్రామంలో సుపరిపాలన –తొలి అడుగు పేరిట ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ,కరపత్రాలు పంచుతూ చేసిన ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.గ్రామంలో మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన పట్ల, ఎమ్మెల్యే పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు... రోడ్లు వేస్తున్నారని, పెన్షన్లు సమయానికి ఇస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చారని స్థానికులు ఎమ్మెల్యేలకు తెలిపారు కొన్నిచోట్ల వీధి డ్రైనేజీలు, త్రాగునీటి ఇబ్బందులు ఎమ్మెల్యేల దృష్టికి స్థానికులు తీసుకురాగా ఎమ్మెల్యే





జ్యోతుల నెహ్రూ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పల రాజు గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, సర్పంచ్ అడపా వెంకట్రావు, మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, కామరాజుపేటసొసైటీ చైర్మన్ పీర్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అడపా బాబులు, మరియు టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అభివృద్ధిని చూసి ఓర్వలేక అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారు

ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట జులై 10.విశ్వం వాయిస్ న్యూస్.**ఆవిడి, కండ్రిగ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం వైపు కూటమి ప్రభుత్వం అడుగులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచింది.ఈ సంవత్సర కాలంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం ఆవిడి కండ్రిగ గ్రామాలలో సుపరి పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఇంకా మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తానని సత్యానందరావు తెలిపారు.దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని ఆయన బాటలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు తన వంతు తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే సత్యానందరావు తెలియజేశారు.కొత్తపేటలో స్థల సేకరణ చేపట్టి ఆర్డిఓ డిఎస్పి భవనాల నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మార్వో ఆఫీస్ పునర్నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల బాబ్జి గని శెట్టి వీరేష్ కంఠంశెట్టి శ్రీనువాస రావు రెడ్డి రామకృష్ణ సురవరపు రామకృష్ణ రెడ్డి తాతాజీ గుబ్బల మూర్తి రెడ్డి శ్రీనివాస్ గుబ్బల సత్యనారాయణ కడలి పార్థసారథి కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు చిక్కం హనుమంతు కముజు శ్రీను ముద్రగడ ఫణి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా తలాటం సత్య జన్మదిన వేడుకలు.



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** జనసేన పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. స్థానిక టూటౌన్ నూకాలమ్మ అమ్మవారి కూడలి లోని ఆయన స్వగృహంలో జరిగిన వేడుకలలో రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుగ్గన బాబ్జి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. సత్య చే కేకు కోసి తినిపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి సత్య కృషి చేస్తున్నారని, సత్య మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అరిగేళ్ళశివాజీ ఆకుల శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్యకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

## కొత్తపేట ను పశువుల విక్రయ కేంద్రంగా అభివృద్ధి చేయాలి

ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట జులై 10. విశ్వం వాయిస్ న్యూస్.**కొత్తపేట మండలం అవిడి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పాల్గొన్నారు.డా.ముద్రగడ వీరరాఘవరావు ఆధ్వర్యంలో అవిడి పశువైద్యశాలలో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన ఒక సంవత్సరంలోపు వయస్సున్న 30 ఆడ దూడలను ఎంపిక చేసి ఈ కార్యక్రమం నిర్వహించారు. దూడలకు పసుపు- కుంకుమ తో బొట్టు పెట్టి, పచ్చజెండా ఊపి ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు. అనంతరం దూడలకు విటమిన్ ఇంజెక్షన్లు, రైతులకు ప్రోత్సాహకంగా స్టీల్ క్యాన్లు, మినరల్ మిక్సర్లు,ఇటుకా టానిక్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మేలైన పశు ఉత్పత్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న కృత్రిమ గర్భధారణ సబ్సిడీని రైతులు వినియోగించుకోవాలన్నారు లేగదూడల సంరక్షణపై అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వ సేవలను రైతులు వినియోగించుకుని పాడి పరిశ్రమలో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. దూడలను మంచి పశువులుగా తీర్చిదిద్దాలని గుజరాత్, హర్యానా రాష్ట్రాల మాదిరిగా కొత్తపేటను పశువుల విక్రయ కేంద్రంగా అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.

## వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళం



**కొత్తపేట ఆత్రేయపురం జూలై 10 విశ్వం వాయిస్ న్యూస్.** కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నకు ఆత్రేయపురం మండలం, లొల్ల గ్రామ వాస్తవ్యులు హను మంతువర్జుల సూర్య వెంకట నరసింహా కుమార్, లక్ష్మి ఫణి కుమారి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 1,00,005/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళంగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.

## జనసైనికులు అండగా పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆర్థిక సాయం





**కొత్తపేట ఆత్రేయపురం జూలై 10. విశ్వం వాయిస్ న్యూస్.** ప్రమాదంలో గాయపవిడి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న జన సైనికుడుకి తాము అండ గా నిలుస్తామని జనసైనికులు భారీ ఆర్థిక సాయం అందించిన సంఘటన కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన రంకిరెడ్డి దుర్గాప్రసాద్ తన వృత్తి పనిమీద వెళుతుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో దుర్గ ప్రసాద్ తీవ్ర గాయం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి జన సైనికులు మరియు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ల సహకారంతో రూ. 1,90,500 లు భారీ ఆర్థిక సాయం దుర్గాప్రసాద్ కు అందజేశారు. దుర్గా ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఈ మొత్తాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము,ఎంపిటిసి వీరబాబు,జనసేన పార్టీ మండల కన్వీనర్ చేకూరి కృష్ణంరాజు,జనసేన పార్టీ నాయకులు సూరపురెడ్డి సత్య,సలాది జయప్రకాశ్ నారాయణ (జేపి),పుత్ర సాయిరాం,మెర్ల నాగేశ్వరరావు బద్దెల గురవయ్య,నామాల ఏసు, బద్దెల నాగన్న బాలు సత్య, అశోక్ కుమార్,పాల్రాజు, సంజు,గోప మనోహర్,గోప తరుణ్ లోవరాజు,ప్రకాష్ పలువురు వీర మహిళలు చుట్టు గుల్ల వరలక్ష్మి, నేతునూరి సుందరి, తదితరులు పాల్గొన్నారు.





# ఎంపిపి పిఎస్ ప్రాథమిక పాఠశాల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కు విశేష స్పందన

**కొత్తపేట ఆత్రేయపురం జూలై 10 విశ్వం వాయిస్ న్యూస్.** ఆత్రేయపురం మండలంలోని తాడిపూడి ఎంపిపి పిఎస్ మెయిన్ ప్రాథమిక పాఠశాల యందు పాఠశాల యందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కేతా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుసంపూడి రామకృష్ణంరాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పేరిచర్ల భీమరాజు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రతి తల్లి తండ్రి ఉపయోగించుకుని విద్యార్థుల భవితకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని, తల్లిదండ్రుల నుండి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే తల్లికి



పాదాభివందనం చేసి సత్కరించి నారు ఈ కార్యక్రమం సందర్భంగా తల్లులకు ఏర్పాటుచేసిన పోటీల్లో గెలుపొందిన వారికి పేరిచర్ల భీమరాజు ఆర్థిక సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి వి ఎన్ ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు వి. రామకృష్ణారెడ్డి ,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలి విద్య గురించి ఎంత చెప్పినా తక్కువే

**పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం**

**తల్లికి వందనం పథకం పూర్తి స్థాయిలో అమలు చేసిన ప్రభుత్వం..**

**కొత్తపేట జులై 10. విశ్వం వాయిస్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, కొత్తపేట ప్రభుత్వ బాలోకొన్నత పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల అభివృద్ధి, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల సూచనలు వంటి అంశాలపై చర్చలు జరిపారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ "విద్య గురించి ఎంత చెప్పినా తక్కువేనని 18వ శతాబ్దంలో మహానుభావుడు జ్యోతిరావు పూలే చెప్పిన మాటలను మనం గుర్తు పెట్టుకోవాలని అన్నారు. 'విద్య లేకపోతే విజ్ఞానం నశిస్తుందని, విజ్ఞానం లేకపోతే నైతికత క్షీణిస్తుందని నైతికత లేకపోతే ఐకమత్యం కోల్పోతాం, ఐకమత్యం లేకపోతే శక్తి నశిస్తుంది, శక్తి లేకపోతే మనిషి మనిషిని అనగద్రొక్కబడతాడు' వీటి అన్నింటికీ మూల



కారణం విద్యా లోపమే అని జ్యోతిరావు పూలే గ్రహించి ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని చెప్పారు. అందుకే మనం ఆయనను స్మరించుకోవాలి," అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని తల్లికి వందనం ఒక్కరుంటె ఒక్కరికి, ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లుల



ఖాతాల్లో నగదు జమ చేస్తున్న విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్నా ఒక్కరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని గుర్తుచేశారు. గురు పౌర్ణమి సందర్భంగా అధ్యాపకులను అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతీ తల్లి/తండ్రి విద్యాభివృద్ధికి సహకరిస్తానని ముక్తకంఠంతో ప్రతిజ్ఞ

**కొత్తపేట జులై 10. విశ్వం వాయిస్ న్యూస్.** జిల్లాపరిషత్ హైస్కూల్, చప్పిడివారిపాలెం నందు, మెగా పేరెంట్స్ మీటింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు కొత్తపేట మండల పరిషద్ అభివృద్ధి అధికారి నరేష్ కుమార్ ముఖ్య అతిధిగా మరియు పరిశీలకులుగా హాజరైయ్యి, కార్యాక్రమ విసిష్టత ను వివరించుట జరిగింది. మరియు విద్యాభివృద్ధి లో తల్లి దండ్రుల పాత్రను హాజరైన తల్లి దండ్రులకు తెలియజేయటం జరింగింది. ఈ కార్యక్రమం నకు ప్రధాన సాక్షులు గా యెడ్ల సత్యనారాయణ (రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ ) వ్యవహారించరు ఈ సమావాశానికి అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. హాజరైన ప్రతీ తల్లి/తండ్రి విద్యాభివృద్ధికి సహకరిస్తానని ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేయటం జరిగింది. కార్యక్రమం లో భాగంగా తల్లి దండ్రులకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. తదుపరి ప్రతీ విద్యార్థి చే తల్లిదండ్రులకు పాదాభివందనం చేయించుట. ప్రతీ విద్యార్థికి ఒక మొక్కను బహుకరించడం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, దాతలు పాల్గొన్నారు విద్యార్థుల తల్లిదండ్రుల కు హెూలీస్టిక్ ప్రగతి పత్రములు ఇవ్వటం జరిగింది. హైస్కూల్ ప్లస్ విద్యార్థులు మత్తుమందులకు దూరంగా



ఉండండి మరియు సైబర్ క్రైమ్ అవగాహన పెంచుకోండి అంశాలపై ఉపన్యాసించుట జరిగింది. హై స్కూల్ ప్లస్ విద్యార్థినిలకు ముఖ్య అతిధుల చేతులమీదుగా, దాతల సహకారం తో సేకరించిన యూనిఫామ్ బహుకరించడం జరిగింది. హాజరైన తల్లి దండ్రులు



అందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా భోజన సదుపాయం కల్పించుట జరిగింది. ఈ కార్యక్రమంనకు విసిష్ట అతిథులు రెడ్డి మసేను, గ్రామ సర్పంచ్ రెడ్డి వెంకట రామసుబ్రహ్మణ్యం వైస్ సర్పంచ్ దిలీప్, ఎంపీటీసీ దూళి సూరిబాబు, విద్యాకమిటీ చైర్మన్ పితాని బాలవెంకట రమణ,వైస్ చైర్మన్త తరిట్ల దుర్గాలక్ష్మి, మాజీ జెడ్పిటిసి రెడ్డి రామకృష్ణ,ఉపాధ్యాయ, ఉపాధ్యేయతర సిబ్బంది హాజరైనారు. వందన సమర్పణ తో కార్యక్రమాన్ని ముగించారు.

# బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి ప్రతి హామీని అమలు చేస్తాం ఎమ్మెల్యే

**కొత్తపేట జులై 10. విశ్వం వాయిస్ న్యూస్.** ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం కండ్రిగ గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు ప్రజల వద్దకు వెళ్లి ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధిని, పథకాలను వివరించారు. నిరుద్యోగ భృతి, ఫ్రీ బస్సు, మహిళలకు నెలకు 1500 చొప్పున ఇచ్చే మహిళా శక్తి వంటి పథకాలను త్వరలోనే అమలు చేస్తామన్నారు. అంతకు ముందు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది,ఎలా చదువుతున్నారు, యూనిఫామ్ బాగుందా అని విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, గుబ్బల నరేష్, కొప్పిశెట్టి



వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి తాతాజీ, గుబ్బల



మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వర(శనేశ్వర) స్వామి దేవస్థానం లైసెన్స్ హక్కు టెండరు -కం- బహిరంగ వేలంపాటలు

**కొత్తపేట జులై 10. విశ్వం వాయిస్ న్యూస్.** డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర(శనేశ్వర) స్వామి వారి దేవస్థానంనకు 2025.07.16.తేదీ నుండి 2025.07.15. వరకు 12 నెలల కాలమునకు వివిధ రకముల సామగ్రిని అనగా కొబ్బరికాయలు,నల్ల నువ్వుల నూనె,కిరాణా, పూజా సామగ్రి సెట్లు, నెయ్యి, పెరుగు, కూరగాయలు,ఫ్లవర్ డెకరేషన్, ప్రింటింగ్ సామగ్రి, టెంట్ హౌస్ సామగ్రి ఎలెక్ట్రికల్ డెకరేషన్, సానిటేషన్ సామగ్రి, జపం, హెూమసామగ్రి సెట్లు, సర్వే కర్రలు, సెక్యూరిటి గార్డులు, స్వీపర్లు, సెర్వెంట్లు సప్లయ్ చేయుటకు టెండరు-కం-ఈ టెండర్లు, దేవస్థానం నందు గల గానుగ మిల్లు నందు ఆడి భక్తులకు నల్ల నువ్వుల నూనెను అమ్ముకొను లైసెన్స్ హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలంపాటలు, అదేవిధంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంనకు కొత్తపేట మరియు ఊబలంక గ్రామాలలో గల ఎ.8-76 సెంట్లు మెరక భూమికి 2025-26 నుండి 2027-28 వరకు 3 సంవత్సరముల కాలపరిమితి కి టెండరు -కం- బహిరంగ వేలంపాటలు ది.15.07.2025 మంగళవారం ఉదయం 10 గంటల నుండి దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద జరుగును. కావున ఆసక్తిగలవారు పాల్గొనవలసిందిగా కోరచున్నాను. ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయం పనివేళలలో సంప్రదించవలెను. డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర(శనేశ్వర) స్వామి వారి దేవస్థానం నందు ఆషాడ బహుళ ఏకాదశి అనగా ది.21.07.2025 సోమవారం శ్రీ పార్వతి అమ్మవారికి శాకంబరి దేవిగా అలంకరణ మరియు ఉదయం 10 గంటలకు వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వారు శ్రీ పార్వతి అమ్మవారికి చీర సారె సమర్పించును. కావున యావన్మంది పై కార్యక్రమాల్లో పాల్గొని, శ్రీ స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా మనవి. శ్రీ స్వామి వారి సేవలో దారపురెడ్డి సురేష్ బాబు సహాయ కమీషనరు మరియు కార్య నిర్వహణాధికారి తెలియజేశారు.



## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందడుగు

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. భావి భారత పౌరుల భవిష్యత్తు బాగుండాలంటే విద్యే పునాదిగా నిలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్యపరంగా సమూలమైన మార్పులు ప్రారంభమయ్యాయనడానికి ఈ మెగా పేరెంట్ మీట్ ఒక ఉదాహరణని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించినట్లు తెలిపారు. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు అందించనున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల ప్రదర్శనను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఆకుల రామకృష్ణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు మార్గం కోసం టాక్టర్ లను అడ్డుకున్న మహిళలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** మాకు రోడ్డు నిర్మాణం చేపట్టండి అంటూ అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్ గ్రామస్తులు స్థానిక యువ నాయకుడు పరమట భీమా మహేష్ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని ట్రాక్టర్లును అడ్డుకున్నారు. అనేక సంవత్సరాలుగా స్మశాన వాటిక రోడ్డు కోసం అనేక పోరాటాలు చేసి రోడ్డు సాధించుకున్నామని, ప్రస్తుతం కొత్తగా అంగన్వాడీ భవనం నూతన నిర్మాణం జరుగుతుందని అదే రోడ్డు మార్గంలో జై భీమ్ నగర్ అంబేద్కర్ నగర్,మంగం వారిపేట పలు ఏరియాలు నుంచి ఇంకా అంగన్వాడి భవనం కు పిల్లలు ఇదే రోడ్డు మార్గంలో రావాలని ప్రస్తుతం మా రోడ్డు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వేసవికాలంలో అనుమతి లేని అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగాయని, వారి వ్యాపారం కోసం రోడ్డును మొత్తం అధ్వానంగా చేసి ప్రస్తుతం రోడ్ ను పట్టించుకునే నాధుడు లేకపోయాడని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ కి వెళ్లాలంటే ఇదే దారిగా పిల్లలందరూ వెళ్తారని చుట్టూ తిరిగి రావాలంటే కనీసం నాలుగు కిలోమీటర్ల సమయం పడుతుందని ప్రజానాయకులు ఎక్కడా అంటూ అధికారులును ప్రశ్నించారు మహిళలు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇప్పుడు అంబేద్కర్ నగర్ కు వస్తుందో అని ఎదురు చూస్తున్నామన్నారు మహిళలందరూ. స్థానిక ఎమ్మెల్యే ఆనందరావు దృష్టికి తీసుకువెళ్లి మా రోడ్డుని నిర్మించుకునే ప్రయత్నం చేస్తామంటూ తెలియజేశారు అంబేద్కర్ నగర్ వాసులు. అలాగే అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మాకు రోడ్డు మార్గం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టి బత్తుల రాణి దుర్గా, సఖిలే మేరీ, సఖిలే నాగమణి, భీమల నాగవేణి, పరమట వెంకటలక్ష్మి, మేరీ, ఉల్లింగి ధనలక్ష్మి, పరమట సత్యవతి,పరమట లక్ష్మణ్, మధు బాబు, మురళి, సఖిలే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**తలిదండ్రుల సమావేశం లో ఎమ్మెల్యే వేగుళ్ళ...**

**మండపేట టౌన్...**



**విశ్వం వాయిస్ న్యూస్...** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట డాక్టర్ పాలడుగుల సత్యవతి చంద్రమౌళి జెడ్పి బాలిక ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల అభివృద్ధి కోసం వివిధ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన విద్యార్థుల సంఖ్య పెంపు తదితర అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్నీ విద్యార్థులకు అందించడం ఆటపాటలలో తర్ఫీదు ఇవ్వడం అత్యుత్తమ ఫలితాలు రాబట్టేలా విద్యాబుద్ధులు నేర్పించడం తదితర అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ చిన్నారులు ఎలా చదువుతున్నారనేది తెలుసుకోవాలని వారి పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నాన ని ఆనాటి విశేషాలను వివరించారు. పాఠశాలల అభివృద్ధి సాధిస్తే తద్వారా సమాజాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారని అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం ముంగర వెంకటరాజు మాట్లాడుతూ పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీ హైస్కూల్ కు విశాలమైన క్రీడా మైదానం ఉందని ఇది తుప్పలతో చెట్లతో నిండి ఉందని గ్రౌండ్ను అందుబాటులోకి తీసుకువస్తే అత్యుత్తమ క్రీడాకారులను అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్, పాఠశాల భవన నిర్మాణ దాత డాక్టర్ పాలడుగుల చంద్రమౌళి, మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు పలువురు పుర ప్రముఖులు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనమే మెగా పేరెంట్స్ మీట్

**ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండువగా సాగిన మెగా పి.టి.ఎమ్ 2.0**

**తల్లిదండ్రులు నెలకు ఒకసారైనా పాఠశాలను సందర్శించండి**

**మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ లో ప్రధానోపాధ్యాయురాలు శాంతి సునీత**









**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ, ప్రత్యేక ఆఫీసర్ సారథ్యంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,జూనియర్ కళాశాలలలో గురువారం మెగా పేరెంట్-టీచర్ మీట్ 2.0 (మెగా పి.టి.ఎమ్ 2.0)ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొనగా, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పాఠశాలలో చదువుతున్న తమ పిల్లల విద్యా,విధానాలపై అవగాహన పొందడానికి మంచి వేదికగా మారింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ ను ప్రత్యేక అధికారి మండల తహసీల్దార్ ఐ.పీ శెట్టి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి శాంతి సునీత అధ్యక్షతన వేడుకగా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విద్యార్థుల తల్లిదండ్రులు,తమ పిల్లలతో కలిసి తరగతి గదిలో పాల్గొనగా ఉపాధ్యాయులు,విద్యార్థుల ప్రవర్తన,తీరుపై సమీక్ష నిర్వహించి వివరించగా తదుపరి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో మ్యూజికల్ చైర్, రంగవల్లులు, థగ్ ఆఫ్ వార్ వంటి పలు పోటీలను నిర్వహించారు, అనంతరం సభ ను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.ఎస్.ఎన్ రెడ్డి, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు లు పాల్గొన్నారు, తొలుత ఎమ్మార్వో ఐ.పి శెట్టి, ఉండవల్లి రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు, స్కిట్ లతో ఆలోచింప చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనమే మెగా పేరెంట్స్ మీట్ అని, ఇలాంటి గొప్ప కార్యక్రమాలతో కొన్ని నూతన అధ్యాయానికి ప్రభుత్వం స్వీకారంచుట్టిందని కొనియాడారు, మండల విద్యాశాఖాధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత విద్యావంతులు గా ఎదగ వచ్చని, తామంతా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన వారమేనని, కార్పొరేట్ పాఠశాలకు ఏమాత్రం తగ్గకుండా, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని, చదువుకుంటున్న విద్యార్థులను తల్లిదండ్రులు పనుల పేరుతో ఇబ్బంది కలిగించ వద్దని వారిని గారాబం చేయక విద్యాపరంగా ప్రోత్సహించాలని సూచించారు, ఎమ్మార్వో ఐపీ శెట్టి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకునే సమయంలో తల్లిదండ్రులు టీవీ, సెల్ ఫోన్ వంటి వాటితో కాలక్షేపం చేస్తే వారు కూడా ఆ పద్దతి నే ఇష్టపడతారని, వారి ప్రయాణంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని బాధ్యతతో పిల్లలను కనిపెట్టాలని సూచించారు, ముఖ్య అతిథులు మాట్లాడుతూ సాంకేతికత పెరిగి అధికమైన చెడు వైపుకు దారి తీస్తుందని,సాంకేతికతను మంచి విషయాలకు ఉపయోగించాలని, తల్లిదండ్రులు పిల్లల విధానాలను పరిశీలించాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యాబుద్ధులు నేర్పినా, తల్లిదండ్రుల విధానాలు వారికి జీవిత పాఠాలు నేర్పిస్తాయని గమనించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ చేయించి గౌరవించారు, పలు పోటీలలో గెలిచి, విజేతలుగా ప్రథమ,ద్వితీయ స్థానాలను సాధించిన తల్లిదండ్రులకు బహుమతులు అందించారు, ముఖ్య అతిథుల సారథ్యంలో విద్యార్థులకు మొక్కలు అందించి, వాటికి గుర్తింపు పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ శాఖా ధనలక్ష్మి, డివైఇవో పి రామ లక్ష్మణమూర్తి, ఎంఈఓ వై సూర్యనారాయణ, కోఆప్టెడ్ మెంబెర్స్ కోణాల వెంకటరెడ్డి, పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, పొరుపు రెడ్డి పద్మ, బిసి సెల్ నాయకులు దొంతంశెట్టి బాలకేదారీశ్వరుడు,కె వెంకట రమణ,కె సురేష్ మండల బిజెపి కార్యకర్త నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# వరద పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఆర్డిఓ మాధవలత.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్.** అల్లవరం మండలంలో వరద పట్ల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆర్ డి ఓ మాధవ్ లత అధికారులను సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఆర్ డి ఓ నిర్వహించారు. శనివారం నాటికి వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలకు భోజనం, త్రాగునీరు, వైద్యం,సదుపాయాలు కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, తాసిల్దార్ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమలాపురం త్రి రత్న బుద్ధి విహార్ లో ఆషాడ బుద్ధ పౌర్ణమి వేడుకలు

**ముఖ్య అతిథిగా బుద్ధ విహార్ వ్యవస్థాపకులు గొల్లపల్లి సూర్యారావు.**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి హింసను విడనాడి శాంతి మార్గం వైపు పయనించాలని. గౌతమ్ బుద్ధుడు అనేక బోధనలు చేశారని అన్నారు.. బుద్ విహార్ జనరల్ సెక్రెటరీ డిబి లోక్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొంది శార్నాద్ జింకల వనం వద్ద ఐదుగురు శిష్యులకు ధర్మ బోధనలు చేసిన రోజు నే గురు పౌర్ణమి గా వేడుకలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ చైర్మన్ నాగ బత్తుల ప్రసాదరావు. పెనుమాల చిట్టిబాబు.కాశి వెంకట్రావు దోనుపాటి నాగేశ్వరరావు ఈవివి సత్యనారాయణ బత్తుల రాజన్ బాబు కోడూరి శ్రీరామ్ మూర్తి. గోసంగి ఆనందరావు. కవి దోనుపాటి వెంకటేశ్వరరావు సిహెచ్ సాంబశివరావు. ఉంద్రు శ్యామలరావు సాపే బాలరాజు డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ కో ఆప్షన్ సభ్యునిగా షేక్ ఇబ్రహీం ఎంపిక లాంచనమే...

**ఈ నెల 16న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** గత ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ కౌన్సిల్ స్థానాలు గెలిచింది. మైనార్టీవర్గానికి చెంది న సయ్యద్ రబ్బానీకో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆయన వ్యక్తి గత కారణాలతో రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఏర్పడ్డ ఖాళీ లో కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కు కమీషనర్ టివి రంగారావు నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ నెల 4 న గడువు ముగిసింది. జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం ఒక్కరే దరఖాస్తు చేశారు. దీంతో ఈ ఎన్నిక కు సంబంధించిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి ఏర్పాటు చేశారు. ఈ నెల 16 న ఈ సమావేశం జరగనుంది. ఇబ్రహీం ఒక్కరే దరఖాస్తు చేయడం తో ఆయన ఎంపిక లాంఛనమే. షేక్ ఇబ్రహీం టిడిపి కి చెందిన వారు. ఇపుడు టిడిపి కి కౌన్సిల్ లో మెజార్టీ ఉండటం తో ఆయన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎంపిక చేశారు. తొలి నుండి టిడిపి కి వీర విధేయుడు గా ఇబ్రహీం వున్నారు. ఎమ్మెల్యేకు సన్నిహితులు గా పేరొందారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 29 వ వార్డు నుండి పోటీ చేసి ఓడిపోయారు. కాగా ఇపుడు కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కానున్నారు. కాగా మండపేట మున్సిపాలిటీ చరిత్ర లో నూర్ భాషా వర్గానికి చెందిన తొలి కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం కావడం విశేషం.

## నందిగాం సురేష్ ను కలిసిన మందపల్లి రవికుమార్...




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** వైయస్సార్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు నందిగామ సురేష్ ను మండపేట వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఆర్ టి ఐ యాక్ట్ విభాగ అధ్యక్షులు 8 వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ అమరావతి లో ఉన్న ఉద్దండ రాయుడుపాలెం లో ఆయన ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.టిడిపి ప్రభుత్వ అక్రమ అరెస్టులతో సంవత్సరం పాటు జైల్లో వేధింపులకు గురి అయ్యారని రవి కుమార్ అన్నారు. బెయిల్ పై విడుదలైన నందిగామ సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరార్శించినట్లు చెప్పారు. పార్టీ అండ దండలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పెడతారని అధికారం ఇస్తే ఈ ప్రతికార కక్ష సాధింపు చర్యలు ఏంటని ప్రశ్నించారు, టిడిపి అక్రమా అరెస్టు లను ఖండించారు ఇది దుర్మార్గ చర్యని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు ఇంచార్జ్ ఎర్రగుంట అయ్యప్ప, దుగ్గిరాల చిన్న తదితరు లు పాల్గొన్నారు.

## దొరబాబు ను పరామర్శించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ సిద్ధార్థ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుని అమలాపురం రూరల్ ఈదరపల్లి లో ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మీ వార్త రిపోర్టర్ కనకాల వెంకటేశ్వరరావు (దొరబాబు) ను అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ, రంబాల సత్యనారాయణ, విశ్వం వాయిస్ రిపోర్టర్ బుజ్జి గురువారం సాయంత్రం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. వారికి దొరబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## చింతలూరు నూకాలమ్మ ఆలయానికి భారీ విరాళం



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్)** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకులకు ఆరాధ్యదైవమైన చింతలూరు నూకాలమ్మ ఆలయానికి మండపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం నాయకులు వంక సాయికుమార్ బాబు భారీ విరాళాన్ని అందజేశారు. ఆషాడ పౌర్ణమి సందర్భంగా గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న రాజగోపురాల నిర్మాణ పనుల నిమిత్తం రూ.5.50 లక్షలను విరాళంగా అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో అల్లంరాజు రామకృష్ణమూర్తి, వైట్ల గంగరాజు, గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, గన్ని సూరిబాబు , బొబ్బా ఏసుప్రభాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం మెరుగైన దిగుబడిని, మాతృభూమి రక్షణను నిర్ధారిస్తుంది..

విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:గ్రామీణ భారతదేశాన్ని పరివర్తన చెందించే విషయానికి వస్తే,కేవలం పథకాలు మాత్రమే సరిపోవు. ఒక దార్శనికత, ఒక దిశ మరియు దీర్ఘకాలిక దృక్పథం అవసరం. ఈ దార్శనికత ఇప్పుడు భారతదేశ సహకార ఉద్యమం మరియు వ్యవసాయ సంస్కరణలలో స్పష్టంగా కనిపిస్తుంది. సహకార రంగంలో కొత్త శక్తి తరంగం ఊపందుకుంది.గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు స్వావలంబన గురించి చర్చించినప్పుడల్లా, సహకారం అనే భావన సహజంగానే గుర్తుకు వస్తుంది.అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన 'సహకార్ సంవాద్' కార్యక్రమంలో, సహకార సంస్థలతో సంబంధం ఉన్న మహిళలు మరియు అట్టడుగు స్థాయి కార్మికులు తమ విజయాలను అద్భుతమైన విశ్వాసంతో పంచుకున్నారు, మార్పు యొక్క గాలులు కాగితంపై మాత్రమే కాకుండా, భూమిపై కూడా వేళ్ళూనుకుంటున్నాయని ప్రతిబింబించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ శ్రేయస్సుకు మార్గం మన గ్రామాల సమిష్టి బలంలో ఉందని నొక్కిచెప్పి అంకితమైన సహకార మంత్రిత్వ శాఖను సృష్టించినప్పుడు ఈ పరివర్తనకు బీజం పడింది. కానీ ఈ విత్తనాన్ని పెంపొందించిన ఘనత కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షాకే దక్కుతుంది - ఆయన సాంప్రదాయ విలువలలో పాతుకుపోయి, ఈ ఉద్యమాన్ని జాతీయ చర్చగా పెంచారు. అంత్యోదయ (చివరి వ్యక్తి యొక్క ఉద్ధరణ) తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొందిన షా, సహకార ఉద్యమంతో అనుబంధం కొత్తది కాదు. ఈ రంగంపై ఆయనకున్న లోతైన అవగాహన కారణంగా, ఆయన 2001లో బిజెపి సహకార సెల్ జాతీయ సమన్వయకర్తగా నియమితులయ్యారు. సహకార సంస్థల పట్ల షా దృష్టి కేవలం రాజకీయపరమైనది కాదు, ఆచరణాత్మకమైనది మరియు లోతైన సానుభూతితో కూడుకున్నది. అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు మరియు మాధవపుర బ్యాంకు వంటి రెండు పనిచేయని సంస్థలను పునరుద్ధరించడం సాధారణ ఘనత కాదు. షా కేవలం మాటల మనిషి కాదని, పరిష్కారాల మనిషి అని ఇది నిరూపించింది. ఇప్పుడు, కేంద్ర సహకార మంత్రిగా, జాతీయ అభివృద్ధి ఎజెండాలో సహకార సంస్థలను కేంద్రంగా ఉంచిన చట్టాన్ని ఆయన పార్లమెంటులో త్వరగా ప్రవేశపెట్టారు. ఈరోజు, సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, సహజ వ్యవసాయం, పాడి విప్లవం, మహిళా సాధికారత, డిజిటల్ పి ఏ సి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీలు) వంటి విభిన్న కార్యక్రమాలు సహకార చట్రంలో విలీనం చేయబడ్డాయి. సహజ వ్యవసాయం గురించి అమిత్ షా మాట్లాడేటప్పుడు, అది పర్యావరణ ఆందోళనలకు మించి, భారతదేశ సాంస్కృతిక స్పృహతో ప్రతిధ్వనిస్తుంది. రసాయన వ్యవసాయం నేలను దెబ్బ తీయడమే కాకుండా రైతు స్వావలంబనను కూడా దెబ్బతీసిందని ఆయన నమ్ముతున్నారు. రసాయనాల వాడకం వల్ల క్షీణించిన నేల సహజ పద్ధతుల ద్వారా పునరుద్ధరించబడి నప్పుడు, రైతు మెరుగైన దిగుబడిని పొందడమే కాకుండా, పునరుద్ధరించబడిన గౌరవాన్ని పొందుతాడు. ఒక వైపు, సహజ వ్యవసాయం అధిక ఉత్పాదకతను నిర్ధారిస్తుందిబీ మరోవైపు, ఇది నేలను కాపాడుతుంది. సహజ వ్యవసాయం కేవలం ప్రత్యామ్నాయం కాదు, అది ముందుకు సాగే మార్గం. 'సహకార్ సంవాద్'లో జరిగిన సంభాషణ సహకారం ఇకపై పాడి లేదా క్రెడిట్ సొసైటీలకే పరిమితం కాదని స్పష్టం చేసింది. ఈ ఉద్యమం ఇప్పుడు ప్రతి గ్రామ గృహానికి చేరుకుంటోంది, ఇక్కడ ఆవు పేడను ఇకపై వ్యర్థంగా చూడరు, కానీ శ్రేయస్సుకు మూలంగా చూస్తారు. పశువుల పెంపకం మరియు సహజ వ్యవసాయం యొక్క కలయిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధి యొక్క కొత్త శిఖరాల వైపు నడిపిస్తోంది. మహిళలు ఇప్పుడు పాల ఉత్పత్తిలో మాత్రమే కాకుండా సేంద్రీయ ఎరువులు మరియు సహజ పురుగుమందుల తయారీలో కూడా చురుకుగా పాల్గొంటున్నారు.నేడు, భారతదేశంలోని మారుమూల గ్రామాల్లో సహజ వ్యవసాయ నమూనాలు రూపుదిద్దుకుంటు న్నందున మరియు సహకార సంఘాలు సేంద్రీయ ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు మార్కెటింగ్‌కు నాయకత్వం వహిస్తున్నందున,



భారతదేశం తన వ్యవసాయాన్ని దాని మూలాలకు తిరిగి అనుసంధానిస్తున్నట్లు మరియు సహకారం ద్వారా పచ్చని, ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు పయనిస్తోందని స్పష్టంగా తెలుస్తుంది. సహకార్ సంవాద్ ద్వారా భారతదేశం అంతటా సహకార మహిళలతో షా పాల్గొన్నప్పుడు, అది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక ఉద్యమం యొక్క వ్యక్తీకరణ. ఈ ఉద్యమం వెనుక సంవత్సరాల అంకితభావం, సంస్థాగత అంతర్దృష్టి మరియు లోతైన సాంస్కృతిక అవగాహన ఉన్నాయి. పరిపాలనా చతురతను తీసుకురావడమే కాకుండా, భారతీయ గుర్తింపులో అంతర్లీనంగా ఉన్న ప్రకృతితో సహకారం మరియు సామరస్యం యొక్క స్ఫూర్తిని కూడా అర్థం చేసుకునే నాయకత్వంలో ఇవన్నీ సాధ్యమయ్యాయి. ఈ రోజు, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో మరియు అమిత్ షా మార్గదర్శకత్వంలో,'సహకార్ సే సమృద్ధి' (సహకారం ద్వారా శ్రేయస్సు) నినాదం ఇకపై కేవలం నినాదం కాదు, ఇది భారతదేశ ఆర్థిక మరియు సామాజిక పరివర్తన యొక్క సజీవ వాస్తవికతగా మారుతోంది.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పు

- విద్యను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశం నారా లోకేష్
- ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం
- విజయ్ దుర్గ కాలేజ్ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్లో కుడిపూడి సత్తిబాబు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గత ప్రభుత్వాలు అమలు చేయలేని వినూత్న సంస్కరణలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్నారని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు అన్నారు. గురువారం గాంధీపురం లో ఉన్న శ్రీ విజయ దుర్గ జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం వలన విద్యా వ్యవస్థ లో సమూల మార్పు వస్తుందని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలు కాలంగా రాష్ట్రంలో ఏ విద్యా శాఖ మంత్రి చేపట్టని వినూత్నమైన పథకాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రవేశపెట్టారని అన్నారు. గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పథకం వర్తింప చేశారని, అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశారని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం దేశంలోనే గొప్ప పథకం అని అన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని తల్లిలందరూ సంతోషంగా ఉన్నారని వివరించారు. నారా లోకేష్ ఎక్కడ ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ముందున్నారని అన్నారు. కాలేజీ సీట్లు విషయంలో తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి సీటు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. పదవులు వస్తే కొందరికి గర్వం వస్తుందని అయితే నారా లోకేష్ ఉన్నతమైన పదవిలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించడంలో అందుబాటులో ఉంటారని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే సదరుద్దేశంతో షైనింగ్ ప్రతిభ పురస్కారాలు విద్యార్థులకు అందించి ప్రోత్సహించారని అన్నారు. కార్పొరేషన్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు కు 500 లేక పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను కార్పొరేట్ స్కూళ్లలో చదివించాలని మాజీ మేయర్ ఆదిరెడ్డి రాఘవమ్మ మేయర్ గా ఉన్న సమయంలో ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా 129 మంది విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలలో ఉచిత విద్య పొందుతున్నారని తెలిపారు. ఈ విధానం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ లో తప్ప రాష్ట్రంలో మరెక్కడ లేదని వివరించారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేది ఆదిరెడ్డి కుటుంబం



మాత్రమేనని అన్నారు. తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న శ్రీ విజయ దుర్గ జూనియర్ కాలేజీ వ్యవస్థాపకులు ఎదురుపాక గాడ్ కు విద్యార్థులు రుణపడి ఉంటారని అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ సందర్భంగా శ్రీ విజయ దుర్గా కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్ రమాదేవి అత్యధిక మార్కులు సాధించినందుకు సాలువాతో సత్కరించారు. మున్సిపల్ స్కూల్స్లో 10వ తరగతి ఫలితాలలో 500 మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క దేవి వరప్రసాద్,శ్రీవిజయ దుర్గ కాలేజీ ప్రిన్సిపల్ డి. వి. ఎస్. ఎన్. మూర్తి, కాలేజీ సిబ్బంది పీ. ఎస్. కే. దుర్గ, జీ.ఎస్.వి.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్

- ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ
- విద్యాశాఖలో అనేక సంక్షేమ పథకాలతో పెనుమార్పులు మంత్రి నారా లోకేష్
- రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ పట్టిందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం, నెహ్రూ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండగల నిర్వహిస్తున్నారని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అని తేడా లేకుండా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 129 మంది మున్సిపల్ పాఠశాలలో చదివే విద్యార్థులు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కార్పొరేట్ కాలేజీలో చదువుతున్నారంటే మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర్రాఘవమ్మ పాలనలో తీసుకొచ్చిన సంస్కరణ అని అన్నారు. జీవితాంతం గుర్తింపు ఉండే విధంగా పేద విద్యార్థులకు ఆదిరెడ్డి కుటుంబం ఫీజులు చెల్లించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక కుటుంబంలో ముగ్గురు విద్యార్థులు ఉంటే ఒకరికి మాత్రమే అమ్మ ఒడి పథకం అమలు చేశారని, ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో సైనింగ్ స్టార్స్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన178 మంది విద్యార్థులకు రూ 20 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతిని అందజేశారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలకు మహానుభావుల పేరు పెట్టి అమలు చేయడం నారా లోకేష్ చేస్తున్న మహోన్నత కార్యక్రమని తెలిపారు. స్కూల్స్ లో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. ఆశాకిరణ్, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, జక్కంపూడి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు.. ఉపాధ్యాయులకు సమాన బాధ్యత

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- బిఈఎం స్కూల్లో రూ. 5 లక్షలతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్న కూటమి ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు అడుగులు వేయిస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గురువారం నగరంలోని మున్సిపల్ పాఠశాలల్లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం నగర్ రౌండ్ పార్కు వద్ద ఉన్న సుంకర భాస్కరరావు మున్సిపల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో బలవర్ధకమైన పదార్థాలు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆలోచనలు చాలా గొప్పగా ఉన్నాయని, మధ్యాహ్నం భోజనం పథకాన్ని డొక్కా సీతమ్మ పేరున అమలు చేస్తున్నారని, యూనిఫాం కిట్లను సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద విద్యార్థులకు అందచేస్తున్నారని ఆయన చెప్పారు. గత వైసీపీ పాలనలో అన్నీ జగన్ పేరున ఉండేవని ఆయన విమర్శించారు. భావిభారత పౌరులైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగుల ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచి, విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాలల అభివృద్ధికి ఉమ్మడిగా కృషి చేయడమేనని ఆయన చెప్పారు. పిల్లల విద్యాపరమైన, సామాజిక సమస్యలను పరిష్కరించడానికి ఇది ఒక వేదిక అని ఆయన పేర్కొన్నారు. పిల్లల విద్యా పురోగతి పిల్లల మార్కులు, పరీక్ష ఫలితాలు, అకడమిక్ పనితీరు గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చిస్తారని దీనివల్ల ఉపాధ్యాయుల బాధ్యతను తల్లిదండ్రులు కూడా కొంతవరకు పంచుకున్నట్లవుతుందని ఆయన అన్నారు. పిల్లలు తరగతి గదిలో ఎలా ప్రవర్తిస్తున్నారు, వారి ఏకాగ్రత ఎలా ఉంది, ఇతర పిల్లలతో ఎలా మెలగుతున్నారు వంటి విషయాలపై చర్చిస్తారని, పిల్లల బలహీనతలు, బలాలు గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియజేస్తారని వాటిని మెరుగుపరచడానికి సూచనలు ఇస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. పిల్లల స్నేహ సంబంధాలు, ఇతరులతో ఎలా మెలగుతున్నారు, సామాజికంగా ఎలా అభివృద్ధి చెందుతున్నారు వంటి విషయాలపై చర్చిస్తారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధికి పరస్పరం సహకరించుకోవడం వల్ల ఉపాధ్యాయులపై భారం తగ్గుతుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి ఎలా పని చేయాలనే దానిపై చర్చిస్తారని, అవసరమైతే, పిల్లల కోసం ప్రత్యేక సహాయక కార్యక్రమాలు లేదా శిక్షణల గురించి చర్చిస్తారని, పిల్లల చదువులో పురోగతి ఎలా ఉంది, తరగతి గదిలో పిల్లల ప్రవర్తన ఎలా ఉంది, పిల్లల బలాలు బలహీనతలు ఏమిటి, పిల్లల సామాజిక నైపుణ్యాలు ఎలా ఉన్నాయి, ఏమైనా ప్రత్యేక సహాయం అవసరమా అనేది కూడా ఈ సమావేశాల్లో చర్చించడం వల్ల విద్యార్థుల ఉన్నతికి దోహదపడినట్లవుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తొలుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు 42వ డివిజన్ మున్సిపల్ కాలనీలోని బిఈఎం స్కూలులో భవానీ చారిటబుల్ ట్రస్టు, పరమేష్ బయోటెక్ సంయుక్త ఆధ్వర్యంలో రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అలాగే చన్నిలాల్ జాజు మున్సిపల్ స్కూలు, టౌన్ ఉన్నత పాఠశాల, లాలాచెరువు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాఠశాలల్లో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, బుడ్డిగ రవి, మరుకుర్తి రవి యాదవ్, ఆయా డివిజన్ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పురోగతిపై శిక్షణ కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు పంచాయతీ పురోగతి సూచిక 2023 24 పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం భారతి, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మూర్తి,మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి 18 వ వార్షికోత్సవం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**సీతానగరం మండలం కాటవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి 18 వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు చాగంటి దుర్గా మల్లికార్జున స్వామి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచసూక్త యుక్తంగా పంచామృతాభిషేక కార్యక్రమం నిర్వహించి అమ్మవారికి విశేష అలంకారాలు చేసి అనంతరం సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని గ్రామస్తులు దర్శించుకున్నారు.అనంతరం ప్రసాద వితరణ, కమిటీ వారు నిర్వహించారు.

# తల్లితండ్రులు పిల్లల దినచర్య గమనించాలిబి సర్పంచ్ రొంగల

**నవోదయకు ఎంపిక అవుతున్న ఏకైక పాఠశాలబి రామకృష్ణ.**

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్బీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లల దినచర్యను గమనించి మంచి మార్గంలో వెళుతున్నారో లేదో తెలుసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్ అన్నారు. గురువారం గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రొంగల గురువులందరికి నమస్కారాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఎన్డీఏ పాలనలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు. ఎన్డీఏ పాలనలో చదువుకున్న విద్యార్థులందరికీ 15వేలు తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ ఉచిత విద్యకిట్లు అందిస్తూ మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో ఉన్నత విలువలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తుందన్నారు.పశ్చిమ గోనగూడెం మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ



ఎన్డీఏ పాలనలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ, మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఇటువంటి ఆత్మీయసమావేశాల వల్ల ఉపాధ్యాయుల ద్వారా పిల్లల ప్రవర్తన, విద్యా విధానం, పిల్లల అభిరుచులు తెలుసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు ఏర్పడతాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి, పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిపేరున ఒక మొక్క నాటి, బాధ్యతగా మొక్క ఎదుగుదలకు సహకరించాలన్నారు. మండలంలో గత నాలుగు ఏళ్ల నుండి తమ విద్యార్థులు నవోదయకు ఎంపికవుతున్న ఏకైక పాఠశాల అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్,



సెక్రటరీ ఎం భాగ్యలక్ష్మి, జనిపల్లి సతీష్, ఎంపిటిసి రొంగల లక్ష్మి, కుచ్చు చెల్లారావు, కొయ్యే సామ్యూల్, స్కూల్ కమిటీ చైర్మన్ పంది చిట్టిబాబు, ఉపాధ్యాయులు ఎంవివిఎస్ఎస్ శర్మ, ఎంఎన్ శ్రీనివాస్, డి ఉషారాణి, బీఎస్సీ లక్ష్మి, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతో గ్రామానికి మంచిపేరు తీసుకురావాలిబి దిడ్డి.

**గ్రామస్తుల ఆధ్వర్యంలో విజేతలకు చిరు సత్కారం.**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్**: గుమ్ములూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (2.0) ఘనంగా నిర్వహించారు. గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి బుచ్చంపేట ఎంపీటీసీ దిడ్డి మాధవరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖమంత్రి లోకేష్ ఆధ్వర్యంలో నూతన విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టి, విద్యా వ్యవస్థను గాడిన పెడుతున్నారన్నారు. మాజీ సర్పంచ్ చిటికెన భాస్కరరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్య, డొక్కా సీతమ్మ పౌష్టిక మధ్యాహ్నభోజన పథకం, ఉచిత విద్య కిట్లను అందించి, చదువుతున్న ప్రతి విద్యార్థికి 15వేలు తల్లికి వందనం అందిస్తున్నారన్నారు. ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తూ, తల్లిదండ్రులు పిల్లలు నడవడికను గమనిస్తూ, చరవాణి, టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. ఏడాది పదోతరగతి పరీక్షలలో తమ పాఠశాల మండలంలో ద్వితీయ స్థానం సాధించిందని, అదేవిధంగా ఈ ఏడాది ప్రతిభ అవార్డుకు ఎంపికైన సూర్యచంద్రిక, త్రిబుల్ ఐటీ కి ఎంపికైన గౌతమి కావ్యశ్రీలను ఉపాధ్యాయులు,గ్రామస్తులు ఆధ్వర్యంలో పూలమాలవేసి సాల్వో ఘనంగా సత్కరిస్తూ మెమెంటోలు అందజేశారు. ఈ



కార్యక్రమంలో పి రాజేంద్రప్రసాద్, కోమలి నరేష్, పీ దుర్గారావు, ఉపాధ్యాయ సిబ్బంది జాకబ్ రాజు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకిస్తూన్న ప్రజలు

**విద్యుత్ స్మార్ట్ మీటర్లు ముందస్తుగా రీచార్జ్ విధానం ప్రమాదకరం**

**రిలే దీక్షలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీ.కే విశ్వేశ్వర రెడ్డి ఆరోపణ**

**నగర ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, పలుపార్టీల నేతలు, అభిమానులు దీక్ష మద్దతు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇళ్ళకు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను బిగించి , కరెంటు బిల్లులు వసూలు చేయడం అనేది ప్రజల జీవన ప్రమాణాలను దివాలా తీస్తుందని, స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి ఆరోపించారు.ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకిస్తూ స్థానిక గోదావరి గట్టు విద్యుత్ శాఖ ఎస్.ఈ కార్యాలయం ఎదుట గురువారం నిరవధిక రిలే నిరహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీకే మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ మాదిరిగా విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా రీచార్జ చేసుకోవాలనే విధానం చాలా ప్రమాదకరమని ఆరోపించారు. ఈ ప్రక్రియలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఒక్కో రేటు నిర్ణయించారని, ఇది ప్రజలను దోపిడీ చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణం ఆపాలని, ఆదాని సంస్థ తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ పార్లమెంటు సభ్యులు జీవీ హర్షకుమార్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించి సంఘీభావం తెలిపారు. మాజీ పార్లమెంటు సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్, సి.పి.ఎం. పార్టీ తరపున టీ. మధు, సి.పి.ఐ. పార్టీ నుండి టి.అరుణ్, బి.పవన్, పోలిన వెంకటేశ్వరరావు,



బి.వి.పూర్ణిమరాజు, ఐ.సుబ్రహ్మణ్యం,రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్, అఖిలపక్ష నాయకులు మాదిరాజు శ్రీనివాస్,దేశిరెడ్డి బలరామ నాయుడు,పేపర్ మిల్లు విశ్రాంత అధికారుల సంఘం ప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పీసీసీ జనరల్ సెక్రటరీ అరిగెల అరుణకుమారి, కాంగ్రెస్ పార్టీ రాజానగరం మండలం కో ఆర్డినేటర్ వై.శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వడయార్, పీసీసీ నాయకుడు బెజవాడ రంగారావు, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు జెటీ రామారావు, కాంగ్రెస్ నేతలు, అనుబంధం విభాగాల నాయకులు కె.పట్టాభి, యాళ్ళ వీరభద్రరావు, సబ్బెళ్ళ విజయ దుర్గా రెడ్డి, పోలుమాటి తేజ, శ్రీరామ్, ముప్పిడి శ్రీనివాస్, కిషోర్ జైన్, బత్తిన చంద్ర రావు, దోసపాటి సత్య ప్రసాద్, పిల్లా శుభాకరరావు, దాడి వెంకట రమణ, దయ్యాల రాజు, బొనిగే రాంబాబు, బుద్ధన లక్ష్మణ రావు, గరగ శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. నిరాహార దీక్ష చేస్తున్న విశ్వేశ్వర రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాజమహేంద్రవరం పుర ప్రముఖులు, ప్రజలు,వివిధ ప్రజాసంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దీక్ష శిబిరానికి చేరుకొని తమ మద్దతు, సంఘీభావం తెలిపారు.ఉ

# శ్రీఅరుణాచలరమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి అన్నసమర్పణ.

**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఏవి అప్పారావు రోడ్, గెయిల్ ఆఫీస్ ఎదురుగా శ్రీ అరుణాచల రమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి అన్నసమర్పణ కార్యక్రమాన్ని నిర్వాహకులు అరుణాచల సంజయ్ మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రతి నెల పౌర్ణమి నాడు శ్రీఅరుణాచల రమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్న సమర్పణ గత 7సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగిస్తున్నామని దీనికి భక్తులు సహకారం రమణ మహర్షి ఆశీస్సులుతో నిర్విఘ్నంగా జరుగుతుందని అరుణాచల రమణ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు అరుణాచల సంజయ్ అన్నారు. అతి త్వరలో శ్రీరమణమహర్షి ఆశ్రమం శ్రీరాంపురంలో నిర్మించడానికి ప్రయత్నం జరుగుతుందని దీనికి భక్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు అరుణాచల సంజయ్ భార్య లలిత, కుమార్తెలు యుక్త శ్రీ, దేవ్యంకా,సత్తి పవన్ కుమార్ రెడ్డి, నల్లమిల్లి రోజా,కొత్తపల్లి సర్వారాయుడు,పాలిక దుర్గా శ్యాంబాబు, నాగారపు శశాంక్,



వన్యం రెడ్డి శ్యామ్ ఫణి,గోదావరి మా అధ్యక్షులుడి.ఎస్.ఎస్ శ్రీనివాస రావు,మహేష్ పిచ్చుక, బొంతు వెంకటరాజు,సి హెచ్. సాయి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి మహెూత్సవాలు.

**బి బాబాకు బత్తులదంపతులు ప్రత్యేక పూజలు.**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ పెట్రోల్ బంక్, శిరిడి నగర్లలో ఉన్న బాబా ఆలయాల్లో గురుపౌర్ణమి మహెూత్సవాలు అశేష భక్తుల సాయి నామస్మరణల మధ్య వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుకొండ పెట్రోల్ బంక్, షిరిడి నగర్ లో ఉన్న బాబాఆలయం వద్ద గురుపౌర్ణమి సందర్భంగా బాబాకు కాగడ హారతి, పంచామృత అభిషేకాలు, పంచ హారతి, శ్రీ లలిత విష్ణుసహస్ర నామ పారాయణం, గురు చాలీసా, సంధ్య హారతి, గురుసత్కారం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు రెండు బాబా ఆలయాల్లోనూ బాబాను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయకమిటీ సభ్యులు బత్తులదంపతులకు పూలమాలు వేసి సాల్వతో ఘనంగా సత్కరించి, వేద పండితుల ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, ఎన్డీఏ నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిన పెడుతున్నాం బిబత్తుల.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఎన్డీఏ ప్రభుత్వం దానిని గాడిని పెడుతూ నూతన సాంకేతిక విద్యా సంస్కరణను అమలు చేస్తున్నామన్నారు. గురువారం కోరుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి శాసనసభ్యులు బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం,సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి నూతన సాంకేతిక విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. విద్యకు పెద్దపీట వేస్తూ తల్లిదండ్రులకు పిల్లలు చదువులు భారం కాకూడదని, చదువుతున్న ప్రతివిద్యార్థికి తల్లికి వందనం కింద 15వేలు, డొక్కా సీతమ్మ పౌష్టిక మధ్యాహ్నం భోజనం పథకం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచడానికి స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శ్రీనివాస్, డాక్టర్ నరసింహారావు, మండల కన్వీనర్ అడ్డాల శ్రీను,బదిరెడ్డి దొర, ముక్కా రాంబాబు,యర్రంశెట్టి పోల రావు,దేవన దుర్గారావు,తన్నీరు తాతాజీ, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

**ఇది మీ పిల్లల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం ఎమ్మెల్యే బత్తుల**



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ,జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి , సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కా సీతమ్మ గారి పేరు మీద మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు తిట్లు పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు జమ చేశారని, పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు కనబరిచిన వారిని గుర్తించి సైనింగ్ అవార్డులు పేరిట సత్కరించారని తెలిపారు. ప్రతీ విద్యార్థికి సంవత్సరానికి 83 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెస్తోందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం సంతోషకర మన్నారు.విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మీ పిల్లల ప్రగతి నివేదికలను మీకు తెలియడంతో పాటు ఆటలు, సాంస్కృతిక, ఇతరత్రా రంగాల్లో కనబరిచిన ప్రతిభ గురించి తెలుసు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం ఎంఈవో స్వామి నాయక్,సీతానగరం మండలం ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వర రావు,మద్దాల యేసుపాదం, కవల గంగారావు,గెద్దాడ త్రిమూర్తులు,మట్ట కాపు, కొండేటి సత్యనారాయణ,దాసరి రమేష్, బొబ్బొరెడ్డి సూరిబాబు,గట్టి సత్యనారాయణ మూర్తి,కాతా సత్తిబాబు,పెంటపాటి శివ,గోకాడ సూర్యావతి,పాలచర్ల పూసలు,ఉలవల రాజా,గద్దె సురేష్,సుండి అబ్బులు,ముత్యాల మహేష్,పిండి వివేక్, ఇతర ఎన్ డి ఏ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతికత మండళ్లకు నిధుల కొరత

న్యూఢిల్లీ

దేశంలో శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పురోగతి, ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా ఉండాల్సిన రాష్ట్రాల సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్‌లు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని నీతి ఆయోగ్ వెల్లడించింది. వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, విపత్తు నిర్వహణ, డిజిటల్ హెరిటేజ్ సెంటర్‌ల అభివృద్ధి, జీఐ మ్యాపింగ్, రిమోట్ సెన్సింగ్, ఆరోగ్య సంరక్షణ పరికరాల తయారీ వంటి రంగాల పరిశోధనలో కౌన్సిల్‌లు కీలక పాత్ర పోషించేవి. అయితే సంస్థాగత లోపాలు, మానవ వనరుల కొరతకుతోడు కేంద్రప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులు బాగా తగ్గడంతో సైన్స్, టెక్నాలజీ మండళ్లు పూర్తిగా నీరుగారిపోతున్నాయని నీతి ఆయోగ్ ఆక్షేపించింది. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 'రాష్ట్రాల శాస్త్రసాంకేతికత మండళ్ల బలోపేతానికి మార్గసూచీ'నివేదికలో నీతి ఆయోగ్ పలు అంశాలను ప్రస్తావించింది.




సిబ్బంది, నిధుల కరువు

శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణల కోసం రాష్ట్రాలు వెచ్చిస్తున్న బడ్జెట్ 2023%–%24 ఏడాదితో పోలిస్తే 2024%–%25లో సగటున 17 శాతం మేర పెరిగినట్లు కనిపిస్తున్నా వాస్తవంలో కొన్ని రాష్ట్రాలు మాత్రమే సమధిక నిధులు కేటాయించాయి. ప్రతిరాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన నిధుల వాటా తెగ్గోసుకుపోతోంది. 2024%–%25లో కేరళ అత్యధికంగా రూ.173.34 కోట్లు, గుజరాత్ రూ.161 కోట్లు, హరియాణా రూ.130కోట్లు, ఉత్తర్‌ప్రదేశ్ రూ.140 కోట్లు కేటాయించారు. ఇవి మినహా మరే ఇతర రాష్ట్రం వంద కోట్లకు మించి బడ్జెట్‌ను కేటాయించకపోవడం విచారకరమని నీతి ఆయోగ్ పేర్కొంది. తెలంగాణ సర్కార్ 2023%–%24లో రూ.8.40 కోట్ల నిధులు కేటాయించింది, 2024%–%25లో రూ.19.23 కోట్లకు పెంచారు. అయితే ఇందులో రాష్ట్రానికి కేంద్ర నిధులు రూ.96 లక్షలు మాత్రమే అందాయని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో 2023%–%24లో రూ.4.84 కోట్లు కేటాయించారు. 2024%–%25 ఏడాదిలో ఒక్క రూపాయి నిధులు పెంచలేదు.

కొన్ని రాష్ట్రాలు పాక్షిక కేంద్ర సహాయాన్ని పొందుతున్నప్పటికీ, కేంద్రం నుంచి కేటాయింపులు 2024%–%25 ఏడాదిలో రూ.50 కోట్ల కన్నా తక్కువగా ఉన్నాయని నీతి ఆయోగ్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ఏజెన్సీల నుండి ప్రాజెక్టు ఆధారిత నిధులను రాబట్టడంతో రాష్ట్రాల మండళ్లు పూర్తిగా వెనుకబడ్డాయని వివరించింది. కొన్ని రాష్ట్రాల కౌన్సిల్‌లు మాత్రం సైన్స్ పార్కులు, సైన్స్ సిటీలను ఏర్పాటు చేయడానికి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, సాంస్కృతిక శాఖలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

అనేక రాష్ట్రాలు తమ పాలక మండలి సమావేశాలను క్రమం తప్పకుండా ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నాయి. దాంతో నిర్ణయం తీసుకోవడంలో జాప్యం అవుతోంది. దీంతో కీలక కార్యక్రమాల అమలు కుంటుపడుతోంది. కొన్ని మండళ్లకు కాస్తంత మెరుగ్గా నిధులు మంజూరైనప్పటికీ ఆ నిధుల సద్వినియోగం జరగట్లేదు. ఆర్థికంగా బలంగా లేకపోవడం, పరిపాలనా అడ్డంకులు, సిబ్బంది కొరత కారణంగా మండళ్లలో విస్తృతస్థాయిలో పరిశోధనలు జరగట్లేదు. దీంతో వాటి సామర్థ్యం తగ్గిపోతోందని నీతి ఆయోగ్ పేర్కొంది.

# సహజ వనరుల లైఫ్‘లైన్’!

‘దేశ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. చమురు కంపెనీల దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయి. వివిధ మార్గాల ద్వారా ఇంధన సరఫరాలు నిరంతరాయంగా అందుతున్నాయి. హోర్ముజ్ మార్గం బందైనా భారత్‌కి ఇబ్బంది లేదు. వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్ వస్తుంది’ %–% ఇజ్రాయెల్%–%ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ మార్గం మూసేస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి ఇటీవల చెప్పిన మాటలివి.

ఆయన చెప్పింది నిజమే. ఇప్పటికే మనదేశం ప్రపంచంలోనే అతిపొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టు నిర్మిస్తోంది. ఇలాంటి పైప్‌లైన్లే ప్రపంచ దేశాలకు చమురు, సహజ వాయువుల వంటి ఇంధనాలు అందిస్తున్న ప్రాణవాయువులు. ఈ పైప్‌లైన్లు ప్రపంచ దేశాలను చుడుతూ భారీగా విస్తరిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఎన్ని కిలోమీటర్ల పొడవుతో గ్యాస్ పైప్‌లైన్ అందుబాటులో ఉందో తెలుసా? 14.2 లక్షల కిలోమీటర్లు.

అంటే భూమిని 35సార్లు చుట్టొచ్చన్న మాట. లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌ఎన్ జీ) పైప్‌లైన్ల సామర్థ్యం 5 బిలియన్ (500 కోట్ల) టన్నులు. అలాగే చమురును సరఫరా చేసే పైప్‌లైన్ల పొడవు 5,04,000 కిలోమీటర్లు.

చమురు, సహజ వాయువు.. ప్రపంచాన్ని నడిపిస్తున్న సహజ ఇంధన వనరులు ఇవి. ఆర్థిక వ్యవస్థ రథచక్రాలివి. ఇంధన భద్రత, ఆర్థిక స్థిరత్వం, సమర్థవంతమైన వనరుల పంపిణీకి చమురు, సహజ వాయువు పైప్‌లైన్లు కీలకమైనవి. ‘అన్నింటా మనం’ అన్నట్టు చమురు, సహజ వాయువు రంగంలో భారత్ సైతం తనదైన ముద్రవేస్తోంది. ప్రపంచంలో అతిపొడవైన లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) పైప్‌లైన్ ప్రాజెక్టుకు మన దేశం శ్రీకారం చుట్టింది.

**టాప్-5లో గెయిల్**

గ్యాస్ సరఫరా కోసం చైనాలో 21.9 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 17,800 కిలోమీటర్లు, భారత్‌లో 20.7 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 14,300 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలో ఇతర అన్ని దేశాల్లో అభివృద్ధి దశలో ఉన్న మొత్తం పైప్‌లైన్ కంటే ఈ రెండు దేశాలు నిర్మిస్తున్నవే అధికం కావడం విశేషం. గ్యాస్ పైప్‌లైన్లను అభివృద్ధి చేస్తున్న టాప్%–%5 మాతృ సంస్థలు ప్రభుత్వ రంగానికి చెందినవి కావడం విశేషం.

రష్యాలో గ్యాస్‌ప్రామ్, చైనా%–%పైప్‌చైనా, భారత్%–%గెయిల్, నైజీరియా%–%ఎన్ ఎన్ పీసీ, ఇరాన్ లో చమురు మంత్రిత్వ శాఖ వీటిలో ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న అత్యంత పొడవైన గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులు 2,775 కిలోమీటర్ల ఇరాన్%–%పాకిస్తాన్ పైప్‌లైన్, అలాగే భారత్‌లో 2,655 కిలోమీటర్ల జగదీష్‌పూర్%–%హల్దియా%–%బొకారో%–%ధమ్రా సహజ వాయువు పైప్‌లైన్. నిర్మాణంలో ఉన్న అతి పొడవైన చమురు పైప్‌లైన్ ప్రాజెక్టుల్లో ఆఫ్రికాలోని చైనా నేషనల్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలోని 1,950 కిలోమీటర్ల నైజర్%–%బెనిన్ ఆయిల్ పైప్‌లైన్, భారత్‌లో నుమాలిఘర్ రిఫైనరీ లిమిటెడ్‌కు చెందిన 1.635 కిలోమీటర్ల పారాదీప్ నుమాలిఘర్ క్రూడ్ పైప్‌లైన్ (పీఎన్ సీపీఎల్) టాప్%–%2లో నిలిచాయి.

**అగ్రదేశాల సరసన మనమూ..**

అమెరికాకు చెందిన ప్రముఖ ఇంధన రంగ విశ్లేషణ సంస్థ ‘గ్లోబల్ ఎనర్జీ మానిటర్’ గణాంకాల ప్రకారం అంతర్జాతీయంగా 59,100 కిలోమీటర్ల గ్యాస్ సరఫరా పైప్‌లైన్స్ నిర్మాణంలో ఉన్నాయి. మరో 1,51,300 కిలోమీటర్ల పైప్‌లైన్ ప్రాజెక్టులు ప్రతిపాదన దశలో ఉన్నాయి. వీటన్నింటి అంచనా వ్యయం 533.6 బిలియన్ డాలర్లు. అభివృద్ధి చేస్తున్న పైప్‌లైన్ల పరంగా చైనా, రష్యా, భారత్, ఆస్ట్రేలియా, యూఎస్ ముందున్నాయి. చమురు సరఫరా కోసం 9,100 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణంలో ఉంది. మరో 21,900 కిలోమీటర్ల ప్రాజెక్టులకు ప్రతిపాదనలు ఉన్నాయి. 2023 మే నాటికి 25.3 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్న మొత్తం చమురు సరఫరా పైప్‌లైన్స్లో 49 శాతం ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో విస్తరించాయి. ఈ ప్రాంతాలు 4,400 కిలోమీటర్ల ముడి చమురు సరఫరా పైప్‌లైన్లను నిర్మిస్తున్నాయి. అలాగే 10,800 కిలోమీటర్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయి.

**2,800 కి.మీ. పొడవు!**

ప్రపంచంలో అతిపొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టును భారత్ చేపట్టింది. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలైన బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ సంయుక్తంగా ఐహెచ్‌బీఎల్ పేరుతో సంయుక్త భాగస్వామ్య కంపెనీని ఏర్పాటు చేశాయి. ప్రాజెక్టు కోసం 1.3 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారు. 2,800 కిలోమీటర్ల పొడవైన ఈ పైప్‌లైన్ ప్రాజెక్టులో గుజరాత్‌లోని కాండ్లను ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌తో అనుసంధానిస్తారు. ఏటా 83 లక్షల టన్నుల ఎల్పీజీని రవాణా చేయగల సామర్థ్యం దీని సొంతం. ఇది దేశ మొత్తం ఎల్పీజీ డిమాండ్‌లో 25 శాతం.

# ఇందిరాగాంధీపై శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణిస్తూ.. దాని నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు అంటూ ఓ విమర్శనాత్మక వ్యాసాన్ని రాశారాయన. ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం. ఆ చీకటి అధ్యాయం నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఎమర్జెన్సీ కాలంలో స్వేచ్ఛను హరించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నం చేశారు.. అంటూ ఎమర్జెన్సీకి యాభై ఏళ్లు పూర్తైన సందర్భంగా “ప్రాజెక్టు సిండికేట్” అనే వెబ్‌సైట్‌లో ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఓ ఆర్టికల్ రాశారు. దేశంలో అంతర్గత గందరగోళాన్ని తొలగించడానికి, బయటి నుంచి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి ఎమర్జెన్సీలాంటి కఠినమైన నిర్ణయం తప్పనిసరి అని ఆమె(ఇందిరాగాంధీని ఉద్దేశించి..) భావించారు. కానీ, ఈ విధానాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేశాయి, అణచివేతతో కూడిన స్థితిలోకి ప్రజలను నెట్టివేశాయి అని పేర్కొన్నారాయన. అయితే స్వేచ్ఛను అణచివేసే చర్యలు ఎంత ప్రమాదకరమో, ప్రజల జీవితాలపై ఎంత తీవ్ర ప్రభావం చూపవచ్చో అంటూ నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఆయన పలు విమర్శలు చేశారు. 21 నెలలపాటు పౌర హక్కులను హరించి వేశారు. సంజయ్ గాంధీ నేతృత్వంలో బలవంతపు వాసెక్టమీ కార్యక్రమాలు.. పేద ప్రాంతాల్లో అమలయ్యాయి. ఢిల్లీలోని స్లమ్ ప్రాంతాలు కూల్చివేయబడ్డాయి, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. న్యాయవ్యవస్థ ఒత్తిడికి లోనై, హేబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేసింది. ఈ చర్యలు “అత్యధిక అధికారాన్ని” ఎలా దుర్వినియోగం చేయవచ్చో చూపించాయి. ఫలితంగా.. ప్రజలు 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని తిరస్కరించి ప్రజాస్వామ్యాన్ని తిరిగి స్థాపించారు అని తన వ్యాసంలో థరూర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీని కేవలం భారత చరిత్రలోని చీకటి అధ్యాయంగా గుర్తుపెట్టుకోవడం కాకుండా, దాని నుంచి పాఠాలను నేర్చుకోవాలి. ప్రజాస్వామ్యం అనేది అది అపురూపమైన వారసత్వం. దానిని నిరంతరం పోషిస్తూ.. పరిరక్షించుకోవాలి. ఈ విషయం ప్రజలందరికీ ఎప్పటికీ గుర్తుండేలా చేయాలి. చరిత్ర మళ్లీ పునరావృతం కాకుండా.. స్వేచ్ఛను నిలుపుదాం అంటూ వ్యాసం ముగించారాయన. 2020లో.. జీ23 పేరిట విడుదలైన లేఖ కాంగ్రెస్‌లో కలకలం రేపింది. శశిథరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు ‘కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం’ కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. అప్పటి నుంచి థరూర్‌కు, కాంగ్రెస్ అధిష్టానానికి గ్యాప్ మొదలైంది. తిరిగి.. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఈ గ్యాప్ మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన ప్రధానమంత్రి మోదీని ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభిప్రాయాల ఆధారంగానే కాం?గ్రెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025లో.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాంగ్రెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాంగ్రెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు. అయితే థరూర్‌పై చర్యలు ఉండబోవని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే ఇప్పటికే స్పష్టం చేశారు. ఈలోపే ఏకంగా ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తప్పుబడుతూ మరో వ్యాసం రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## మోదీ అరుదైన ఘనత

దిల్లీ

ప్రధాని నరేంద్రమోదీ సరికొత్త మైలురాయిని చేరుకున్నారు. నమీబియా పార్లమెంటులో బుధవారం చేసిన ప్రసంగంతో కలిపితే 11 ఏళ్లలో 17 దేశాల పార్లమెంట్లను ఉద్దేశించి ఆయన మాట్లాడినట్లయింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీ ఆ సంఖ్యను సమం చేశారు. దీనిపై భాజపా హర్షం వ్యక్తంచేసింది. వేరే దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి ఎక్కడుందని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్–టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది. ఆయన నాయకత్వంలో దేశ ప్రయోజనాలు పదిలమనే నమ్మకం ప్రజలకు ఉందని పార్టీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల సమావేశంలో చెప్పారు. సైనిక, దౌత్య, వాణిజ్య ప్రయోజనాలను ఆయన కాపాడతారన్నారు.

## 17కు పెరిగిన మృతుల సంఖ్య

వడోదర/అహ్మదాబాద్

గుజరాత్‌లోని వడోదర జిల్లాలో బుధవారం ఉదయం వంతెన పాక్షికంగా కుప్పకూలిన ఘటనలో మరణాల సంఖ్య గురువారానికి 17కు పెరిగింది. ఇంకా ఆచూకీలేకుండా పోయిన నలుగురి కోసం మహిసాగర్ నదీప్రవాహం వెంట ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్ల బృందాలు విస్తృతంగా గాలింపు కొనసాగిస్తున్నాయి. ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే 40 ఏళ్లనాటి ఏకైక గంభీర్ వంతెన కుప్పకూలడంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి. “పాద్రా పట్టణ సమీపంలో కూలిన గంభీర%–%ముజ్‌పూర్ వంతెన వద్ద గాలింపు కొనసాగుతోంది. వర్షాలు, నదీ ప్రవాహం వెంట బురద కారణంగా గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కల్గుతోంది” అని వడోదర జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహన్ ఆనంద్ చెప్పారు. నదీ ప్రవాహం మధ్యలో పడిపోయిన వాహనాలను లాగేందుకు, గాలింపు చర్యల కోసం తాత్కాలికంగా ప్రత్యేక వంతెనను నిర్మించామని వడోదర జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా చెప్పారు.

**నాలుగేళ్లలో 16 వంతెన ప్రమాదాలు**

వంతెన కూలిన ఘటనపై విపక్ష కాంగ్రెస్ స్పందించింది. “ గత నాలుగేళ్లలో రాష్ట్రంలో 16 వంతెన దుర్ఘటనలు జరిగాయి. ఈ అంశంలో సిట్‌తో దర్యాప్తు చేపట్టాల్సిందే. లేదంటే ఉద్యమం చేస్తాం. ప్రభుత్వపాలన అమోఘంగా ఉందంటూ ప్రసంగాలు, అడ్వర్టైజ్‌మెంట్లు ఇవ్వడంలోనే బీజేపీ నాయకత్వం, ప్రభుత్వ అధికారులు బిజీగా ఉన్నారు” అని కాంగ్రెస్ విమర్శించింది. రాష్ట్రంలో నాయకత్వలోపం ఉందని, ఇలాంటి ప్రభుత్వానికి ఓటర్లు సరైన సమయంలో బుద్ధి చెప్తారని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ ఘటనలో వంతెనల తనిఖీలో నిర్లక్ష్యం వహించారంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖకు చెందిన నలుగురు ఇంజనీర్లను గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ గురువారం సస్పెండ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖను ఆయన దగ్గరే ఉంది.

## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. ‘కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటివ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు’ అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా

**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. “సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. ‘కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు’ అని ఆయనే అన్నారు” అని పేర్కొన్నారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

# తల్లికి వందనం 13 వేలు వచ్చాయి 2 వేలు మా స్కూల్ అభివృద్ధికి ఇచ్చాను సార్







**మంత్రి సుభాష్ తో విద్యార్థుల ముచ్చట్లు**

**పండుగలా మెగా పేరెంట్ టీచర్స్ మీట్**

**రామచంద్రపురంలో వినూత్నంగా మెగా పేరెంట్ టీచర్స్ మీట్**

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-**ఏం చదువుతున్నావ్ బాబూ.. స్కూల్లో టీచర్లు చదువు బాగా చెబుతున్నారా, మధ్యాహ్న భోజనం బాగుంటుందా,మీకు ఇచ్చిన యూనిఫామ్ నచ్చిందా,తల్లికి వందనం డబ్బులు మీకు అందాయా,ఎంత డబ్బులు వచ్చాయి 13 వేలే వచ్చాయా,మరి మరో రెండు వేలు ఎవరు తీసుకున్నారు.అంటూ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. రామచంద్రపురంలోని రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ ఆధ్యాంతం వినూత్నంగా ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సుభాష్ విద్యార్థులతో మమేకమై వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను స్కూల్ విద్యార్థులు నడిగి తెలుసుకున్నారు.తొలుత ఆకుల తారకేశ్వర్ అనే ఏడవ తరగతి విద్యార్థిని వేదిక పైకి పిలిచి మంత్రి మీ స్కూల్లో పరిస్థితిలు ఎలా ఉన్నాయి అని అడగగా అన్ని చాలా బాగున్నాయి సార్, యూనిఫాం చాలా బాగుంది,చక్కగా బుక్స్ అన్నీ ఇచ్చారు, మధ్యాహ్నం భోజనం కూడా బాగుంటుంది,మా అమ్మ అకౌంట్లో ప్రభుత్వం వేసిన డబ్బులు కూడా పడ్డాయి సార్ అంటూ చిరునవ్వుతో ధైర్యంగా వివరించాడు.దీనికి మంత్రి సుభాష్ స్పందిస్తూ ఎంత సొమ్ము మీ అమ్మ అకౌంట్లో పడ్డాయి అని ప్రశ్నించగానే 13 వేలే పడ్డాయి సార్ అంటూ చురుగ్గా జవాబు ఇచ్చాడు.అదేంటి 15 వేలు పడాలి కదా మిగిలిన 2 వేలు ఎవరు తీసుకున్నారు నేనా లేకపోతే నారా లోకేష్ తీసుకున్నాడా అని నవ్వుతూ ప్రశ్నించడంతో ఆ విద్యార్థి స్కూల్ డెవలప్మెంట్ కి ఇచ్చాను సార్ అంటూ గడుసుగా సమాధానం చెప్పి అందరిని విస్మయానికి గురి చేశాడు.పర్లేదు అన్ని విషయాలు బానే తెలుసుకున్నావు అంటూ మంత్రి సుభాష్, రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ఆ విద్యార్థిని అభినందించారు. అనంతరం మంత్రి సుభాష్ విద్యార్థుల మధ్యలోకి వెళ్లి నేలపై కూర్చొని విద్యార్థులతో పలు ప్రశ్నలు వేసి ముచ్చటించారు. విద్యార్థినులు అనిత జ్యోతి,అలేఖ్య,అమ్ములు, బేబీ కళ్యాణి తదితరులు మంత్రితో ముచ్చటిస్తూ మీరు చాలామంది పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారని పేపర్లలో చూసాము సార్, చాలామంది చెబుతుంటే విన్నాము కూడా,మీరు చాలా మంచి మంత్రి,మీరు గ్రేట్ సార్ అంటూ మంత్రితో కరచాలనం చేసి మురిసిపోయారు.మంత్రి సుభాష్ నేలపై కూర్చొని విద్యార్థులతో సమానంగా కలిసిపోయి వారితో ముచ్చటిస్తుంటే థాంక్యూ సుభాష్ సార్...థాంక్యూ సీఎం సార్.... థాంక్యూ పవన్ సార్....థాంక్యూ లోకేష్ సార్...అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి టీచర్స్ పనితీరు, హైస్కూల్లో ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం విత్తనాల సుబ్బారావు,ఇన్చార్జి హెచ్ఎం ఎన్ఎస్ పద్మావతి లు విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ టెన్త్ లో మంచి ఉత్తీర్ణత ఫలితాల సాధనకు కృషి చేశారని, హైస్కూల్ విద్యాభివృద్ధికి నిత్యం పాటుపడుతున్నారని పేరెంట్స్ అంతా ముక్తకంఠంతో మంత్రి సుభాష్ దృష్టికి తీసుకొచ్చారు.దీంతో మంత్రి సుభాష్ హెచ్ఎం సుబ్బారావు,పద్మావతి ఇరువురిని అభినందించారు.అలాగే ఎంఈఓ లు వీర్రెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి లు కూడా విద్యాభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందిస్తున్నారని పేరెంట్స్ మంత్రికి వివరించారు. కార్యక్రమం అధ్యంతం ఉత్సాహంగా, వినూత్నంగా సాగటంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి,మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# లంక పరిసర గ్రామాల ప్రజలను వరదల సమయములో తగు జాగ్రత్త తీసుకోవాలి

**రెవిన్యూ డివిజనల్ అధికారి,కొత్తపేట**

**పి.డి, డి.ఆర్.డి.ఏ మరియు ప్రత్యేక అధికారి**





**కొత్తపేట పి గన్నవరం జూలై 10.విశ్వం వాయిస్ న్యూస్.** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం గంటి, పి.గన్నవరం మండలం గంటి పెదపూడి శివారు గ్రామాలైన బూరుగు లంక, గంటి పెదపూడి లంక, అరిగెల వారి పేట మరియు ఊడుముడి శివారు గ్రామమైన ఊడుముడి లంక ప్రజలు రాక పోకలు సాగించు తాత్కాలిక గట్టు మార్గం, వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోవటంతో జిల్లా కలెక్టర్, డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి ఆదేశములతో శ్రీకర్,రెవిన్యూ డివిజనల్ అధికారి, కొత్తపేట మరియు టి.సాయినాథ్ జయచంద్ర గాంధీ, పి.డి, డి.ఆర్.డి.ఏ మరియు ప్రత్యేక అధికారి, పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం వారు సంయుక్తంగా లంక పరిసర గ్రామాల ప్రజలను నేరుగా కలిసి వరదల సమయములో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా పడవలపై ప్రయాణాలు సాగిస్తున్న వారు ఖచ్చితంగా లైఫ్ జాకెట్లు దరించవలెనని, పరిమితి మించి పడవలపై ప్రయాణం చేయవద్దని, విద్యార్థులకు సరిపడు లైఫ్ జాకెట్లు అందుబాటులో వుంచామని తెలిపారు. మంచి నీటి వసతి, వైద్య మరియు విధ్యుత్ సదుపాయాలపై సంబందిత అదికారులను ఆదేశించినారు. పునరావాస కేంద్రాల వద్ద నిల్వ వుంచిన నిత్యావసర సరుకులను పరిశీలించారు. అదికార యంత్రాంగం అంతయు 24 7 ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. వరద నీటి ప్రవాహానికి కొట్టుకు పోయిన నది పాయ ఇరువైపులా పోలీసు, రెవిన్యూ గస్తీ వుండాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం తహశీల్దార్ శ్రీ పల్లవి, ఎంపిడిఓ ఉమా మహేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పోలీసు మరియు అగ్నిమాపక శాఖ సిబ్బంది హాజరయ్యారు.

# పి 4 స్కీం ద్వారా బంగారు కుటుంబాలకు దత్తతనివ్వాలి

**సంబంధిత అధికారులకు సూచించిన**

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూలై 10:** ప్రభుత్వ దాతలు ప్రజలు భాగస్వామ్యంతో పి4 స్కీం ద్వారా జీరో పేదరికం సాధించడానికి గ్రామస్థాయి నుండి మార్గదర్శకులను ఎంపిక చేస్తూ బంగారు కుటుంబాలకు దత్తత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు గురువారం అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీరో పేదరికం పి4 పథకం అమ లు విధి విధానాలు క్షేత్రస్థా యిలో బంగారు కుటుం బాల వారిని జి ఎస్ డబ్ల్యూ రా సూక్ష్మస్థాయిలో తనిఖీ చేసి వారి అవసరాల గుర్తిం పు, బంగారు కుటుంబాల విద్యా వసతులు సామాజిక భద్రత కమ్యూనిటీ సదుపా యాలు జీవనోపాదులు ఉద్యోగాల కల్పన ఆర్థిక సపోర్టు వంటి అంశాలపై నివేదిక రూపకల్పన, మార్గదర్శకులు ఎంపిక, ఎన్టీఆర్ భరోసా రెవెన్యూ సేవలు ఆసుపత్రి సేవలు దేవాలయాల్లో సదుపాయా లు అంశాలపై నెగిటివ్ పాజిటివ్ సంతృప్తి స్థాయి లు, సీజనల్ వ్యా ధులు వివిధ సంక్షేమ వసతి గృహాలలో వసతులు కల్పన మరమ్మత్తు పనులు కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్లు నెలకొల్పేందుకు భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 64 వేల మంది బంగారు కుటుంబా లను గుర్తించడం జరిగిందని వీరి అందరి అర్హతలను మరొకసారి సూక్ష్మస్థాయిలో విచారించేందుకు జి ఎస్ డబ్ల్యూ ఎస్ విభాగం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వం షెడ్యూల్ ని ప్రకటించిందని ఆ తదుపరి అర్హులైన బంగారు కుటుంబాలకు ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల మంది బంగారు కుటుంబాలను మార్గద ర్శకులకు దత్తత నివ్వాలని లక్ష్యంగా నిర్దేశిం చిందన్నారు ఆ మేరకు జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మన తెలుగు సమాజానికి తోడుగా పేరిట విద్యా వసతులు సామాజిక భద్రతా పింఛన్లు, సామాజిక సదుపాయాలు, జీవనోపా దులు ఉద్యోగాలు కల్పన ఆర్థిక సహాయం వంటి అంశాలను సేకరిస్తూ జీరో పేదరికం సాధన దిశగా బంగారు కుటుంబాల ప్రాధాన్యత అవసరాలను తీర్చేందుకు మాడ్యూల్ ప్రకారం ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్లు నిర్మాణానికి ముందుకు వచ్చారని ప్లాంట్లు ఏర్పాటుకు అనువైన చోట్ల గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్లాంట్లు ఏర్పాటుపై అభిప్రాయాల ను సేకరిస్తూ భూసేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆసుపత్రి సదుపాయాలు దేవాలయ సదుపాయాలు రెవిన్యూ సేవలు అంశాలలో ఆశిం చిన సంతృప్తి స్థాయి లలో పురోగతిని తీసుకుని రావాలని ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అదే స్థాయిలో అన్ని రంగాలలో సంతృప్తి స్థాయిలను మెరుగు పరచాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో వసతులను మెరు గుపరచ డంతోపాటు విద్యార్థినీ విద్యార్థుల భవితవ్యానికి బంగారు బాటలు వేస్తూ వారి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని ఆదేశించారు సీజనల్ మరియు కీటక జనత వ్యాధులు నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు జ్వర పీడిత కేసులు పట్ల అప్రమ త్తంగా ఉంటూ వ్యాధుల తీవ్రతను పూర్తిగా అరికట్టాల న్నారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గారా వు ద్వారా జిల్లా ఆర్థిక గణాంక అధికారి మురళీ కృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్ డిపిఓ శాంతిలక్ష్మి డి ఎల్ డి వో రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## వైసిపి నాయకుడు నెక్కింటి బుజ్జి జన్మదిన వేడుకలు



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్):** మండలం పరిధిలో పెదపళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు నెక్కింటి వెంకట్రాయుడు (బుజ్జి) జన్మదిన వేడుకలు గురు వారం ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అభిమానుల సమక్షంలో బుజ్జి కేక్ కట్ చేశారు. ముందుగా అభిమానులు బుజ్జికి సాలువ పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తనపై ఇంతటి అభిమానాన్ని చూపిస్తున్న అందరికీ ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శాకంబరిగా రావులమ్మ అమ్మవారు



**ఆలమూరు(విశ్వం వాయిస్ న్యూస్ ):**ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆలమూరు గ్రామ దేవత శ్రీ రావులమ్మ అమ్మవారు శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆషాడ మాసంలో శాకంబరి అమ్మవారి దర్శనం అత్యంత పవిత్రం. పౌర్ణమి ఘడియల్లో మరింత విశేషమని పండితులు చెబుతారు. జీవులందరికీ అన్నాదులు, శాకములు ప్రసాదించి పోషించే తల్లి అయిన శాకంబరీ అమ్మవారిని దర్శించిన వారికి అన్న పానీయాలకు లోటుండదని ప్రతీతి. గురువారం ఆలమూరు గ్రామదేవత రావులమ్మ అమ్మవారిని భక్తుల సహకారంతో 558 కేజీలు, 58 రకాల వివిధ కూరగాయలు ఆకుకూరలతో అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేస్తున్నట్లు ఆలయ అర్చకులు వేదుల లక్ష్మణ శర్మ తెలిపారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్సీ ...

**వైసిపి ప్రభుత్వం విద్య కోసం పెట్టిన పథకాలు...**

**పేరు మార్చి అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పై...**

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ బొమ్మి.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్.** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాయ్స్ అండ్ గర్ల్స్ ,గోడి నందు జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 నందు పాల్గొని ఉపాధ్యాయులు విద్యార్థులు, పాఠశాల మౌలిక సదుపాయాలు గురించి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడడం జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వం విద్యార్థుల కోసం జగనన్న నాడు నేడు, అమ్మ ఒడి,జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన వంటి పథకాలను, ఇప్పటి కూటమి ప్రభుత్వం పేర్లు మార్చి కొనసాగించడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విధిగా మధ్యాహ్న భోజన పథకం టాయిలెట్స్ నిర్వహణ హాస్టల్ నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు మెమొంటో కూడా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాల ల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు ,ఎస్ఎంసి చైర్మన్, ఎస్ఎంఎస్ సభ్యులు, గ్రామ పెద్దలు,రేవు శ్రీనివాసరావు, ఉందుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ డి పి ఎస్ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్**

**టి నిషాంతి, ఆర్డీవో కే మాధవి**



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం సమనస ఐ డి పి ఎస్ పాఠశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ వేడుకలు నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి రెవెన్యూ డివిజనల్ అధికారిని కే మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొనగా వారి సమక్షంలోనే పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులతో వారి తల్లులకు పాద పూజ చేయించి పాదాభివందనం చేసి తల్లుల ఆశీర్వాదం పొందారని అలాగే విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారని మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నది మిగిలిన విద్యార్థులతో ఏ విధంగా ఉంటున్నారని అలాగే టీచర్స్ చెప్పే పాఠాలు వారు ఎలా అర్థం చేసుకుంటున్నారు అనేది అర్థమవుతుందని ఆ విధంగా తల్లిదండ్రులు కూడా భాగస్వామ్యం అవటంతో పిల్లల యొక్క ఆశయాలు సాధించేందుకు దోహదపడతాయని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మను విహార్ తెలియజేశారు ఈ కార్యక్రమాల ద్వారా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు అలవర్చినందు కు పాఠశాల యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com